ప్రజాశక్తి
గురువారం 4 జనవరి 2024 8 పేజీలు





ప్రకాశం బాపట్ల

కలెక్టరేట్ వద్ద ఉద్రిక్తత

- అంగన్‌వాడీలకు, పోలీసులకు మధ్య తోపులాట
- ఇద్దరు కార్యకర్తలకు గాయాలు
- బైటాయించిన అంగన్‌వాడీలు



ఒంగోలులో పోలీసులకు, అంగన్‌వాడీలకు మధ్య తోపులాట

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ఎపి అంగన్‌వాడీ వర్కర్స్, హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఒంగోలు కలెక్టరేట్ వద్ద బైటాయించేందుకు బుధవారం జిల్లా నలుమూలల నుంచి వందల సంఖ్యలో అంగన్‌వాడీలు తరలివచ్చారు. కలెక్టరేట్ వద్దకు వస్తున్న అంగన్‌వాడీలను పోలీసులు ఆపేందుకు ప్రయత్నించారు. బారికేడ్లను అడ్డు పెట్టారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీలకు, పోలీసులకు తోపులాట జరిగింది. ఇద్దరు అంగన్‌వాడీలకు కూడా గాయాలయ్యాయి. ఈ నేపథ్యంలో కలెక్టరేట్ వద్ద ఉద్రిక్త వాతావరణం చోటుచేసుకుంది. అంగన్‌వాడీల నుంచి తీవ్ర ప్రతిఘటన ఎదురవడంతో చేసేదేమీ లేక పోలీసులు మిన్నకుండి పోయారు. అంగన్‌వాడీల నిరవధిక సమ్మెకు టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు మద్దతు ప్రకటించారు.

సమ్మెలో భాగంగా బైటాయించేందుకు ఒంగోలు కలెక్టరేట్ వద్దకు ఉదయం 8.30 గంటలకే అంగన్‌వాడీలు చేరుకున్నారు. కలెక్టరేట్ పరిసర ప్రాంతాలలో పోలీసులు వాహనాలతో సహా మోహరించారు. ఈ సందర్భగా ఎపి అంగన్‌వాడీ వర్కర్స్, హెల్పర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఈదర అన్నపూర్ణ, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.రమేష్ మాట్లాడుతూ ప్రభుత్వం చొరవ తీసుకొని సమస్యలను పరిష్కరించకపోతే ఆందోళన కార్యక్రమాలను మరింత ఉధృతం చేస్తామన్నారు.

కలెక్టర్ కార్యాలయం దిగ్బంధం

కలెక్టరేట్ రెండు గేట్లకు అడ్డంగా ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2.30 గంటల వరకు అంగన్‌వాడీలు బైఠాయించారు. మధ్యాహ్నం ఒంటి గంట సమయంలో కలెక్టరేట్‌లో పనిచేసే ఉద్యోగులు, అధికారులు భోజనానికి వెళ్ళేందుకు బయటకు రాగా, రెండు గేట్లను పోలీసులు మూసివేయించారు. దీంతో అధికారులు, ఉద్యోగులు బయటకు పోలేక ఇబ్బందులు పడ్డారు. గేట్ల ముందుకు ఉన్న అంగన్‌వాడీలను అక్కడి నుంచి పంపించేందుకు పోలీసులు ప్రయత్నించగా మహిళలు ప్రతిఘటించారు. ఇనుప బారికేడ్లు అడ్డంగా పెట్టి వారిని దూరంగా పంపే ▶ 2లో



ఒంగోలు కలెక్టరేట్ వద్ద బైటాయించిన అంగన్‌వాడీలు



బాపట్ల కలెక్టరేట్ వద్ద బైటాయించిన అంగన్‌వాడీలు

ఒంగోలులో పోటీపై

'శిద్దా' తర్జనభర్జన

- మార్కాపురంలో తెరపైకి పార్టీ అధ్యక్షుడు జంకె
- గిద్దలూరు నుంచి బాలినేని పోటీ ఖాయం.!

ప్రజాశక్తి-ఒంగోలు బ్యూరో

వైసిపిలో టిక్కెట్లపై ఉత్కంఠ కొనసాగుతోంది. ఆఖరు నిమిషం వరకూ ఎలాంటి మార్పులుంటాయనే దానిపైనే చర్చ సాగుతోంది. ప్రధానంగా ఒంగోలు అభ్యర్థిపైనే పార్టీ అధిష్టానం ఇంకా ఓ కొలిక్కి రాలేక పోతోంది. ఒంగోలు నుంచి పోటీచేయాలని మాజీ మంత్రి శిద్దా రాఘవరావును పిలిచి సిఎం జగన్ నేరుగా చెప్పేశారు. ఆయన పోటీలో ఉంటారా? లేక ఆయన కుమారుడు సుధీర్‌బాబు ఉంటారా? అనే దాని కన్నా ఆయన పోటీకి అంగీకరించాల్సి ఉంది. ఏం చేయాలనే దానిపై మాజీ మంత్రి శిద్దా రాఘవరావు సందిగ్ధంలోనే ఉన్నారు. రెండు రోజులు సమయం కావాలని సిఎం జగన్‌కు చెప్పి వచ్చాక ఇక్కడ పరిస్థితులపై ఆయన ఆరా తీస్తున్నారు. బాలినేని గిద్దలూరు పోవడానికి కారణాలపై విశ్లేషిస్తున్నారు. ఇక్కడ అదనంగా వచ్చే వర్గాల ఓట్లు ఏమిటనే దానిపైనా దృష్టి సారించారు. నిర్ణయం తీసుకోవడానికి ఆయన తర్జనభర్జన పడుతున్నారు. ఏం చేయాలనే దానిపైనే మీమాంసలో పడ్డారు. సిఎం జగన్ స్వయంగా చెప్పాక ఎలాంటి నిర్ణయం తీసుకోవాలన్నది ఆయన చేతిలోనే ఉంది. బుధవారం నాటికి ఏ నిర్ణయమూ తీసుకోలేదు. మరో వైపు మాజీ మంత్రి బాలినేని కూడా ఒంగోలులో గెలుపు బాధ్యత తనదేనంటూ చెబుతున్నారు. ఇక అన్ని వైపులా శిద్దా ఆలోచిస్తున్నారు. తన సన్నిహితులు, పార్టీ నేతలతో మంతనాలు సాగిస్తున్నారు. ఇక్కడ బాలినేని అనుచరులు ఆయనకు చేసినంత పట్టుదలతో చేస్తారా? లేదా? అనేదీ చర్చగా ఉంది. మరో వైపు మారిన రాజకీయ సమీకరణలను కూడా పరిగణలోకి తీసుకోవాల్సిన అవసరం కూడా కనిపిస్తోంది. ఏదేమైనా ఇప్పుడు శిద్దా ఇక్కడ పోటీపై సందిగ్ధంలోనే ఉన్నారు. గిద్దలూరులో సీనియర్ నేత బాలినేని దాదాపుగా ఖరారైనట్లే.. ఆయన్ను అక్కడ పోటీ చేయాలని సిఎం జగన్ స్పష్టంగా చెప్పారు. అక్కడ పోటీ చేస్తేనే మిగతా నియోజకవర్గాల్లో ప్రచారం చేయడానికి, ఎన్నికల వ్యవహారాలు చూడటానికి అవకాశం ఉంటుందని సూచించారు. దీంతో బాలినేని కూడా సరేనన్నారని సమాచారం. ఒక వేళ ఒంగోలులో శిద్దా పోటీకి సానుకూలంగా లేకుంటే బాలినేని మళ్లీ ఒంగోలు రాక తప్పదా? అనే చర్చ కూడా కొంత ఉంది. ఇక మార్కాపురంలో పార్టీ అధ్యక్షుడు జంకె వెంకటరెడ్డి పేరు పరిశీలనకు వచ్చింది. మంగళవారం నాడు విజయసాయిరెడ్డితో భేటీ అయ్యారు. టిక్కెట్టు ఇస్తే మంచి మెజార్టీతో గెలుస్తానని జంకె చెప్పారు. సిట్టింగు ఎమ్మెల్యే నాగార్జునరెడ్డిని తాడేపల్లికి పిలిచి మాట్లాడతారని సమాచారం. మార్కాపురంలో జంకె వెంకటరెడ్డి పేరు కూడా సిఎం జగన్ వద్ద పరిశీలనలో ఉంది. దీంతో జంకెకు అవకాశాలపై సానుకూల చర్చ సాగుతోంది. ఇక కనిగిరి, దర్శి స్థానాలపై స్పష్టత వచ్చినా ప్రకటించనందున ఉత్కంఠ కొనసాగుతోంది.



సిఎం జగన్‌తో శిద్దా (ఫైల్)

ముఖ్యమంత్రి నిర్ణయమే శిరోధార్యం

8లో ▲



ఘటనాస్థలంలో మృతదేహాలు

కారు, బైక్ ఢీకొని

తండ్రి, కొడుకు మృతి

3లో ▲

ఆర్థిక బకాయిలు చెల్లించండి

- యుటిఎఫ్ రాష్ట్ర గౌరవాధ్యక్షులు కె.శ్రీనివాసరావు డిమాండ్
- ఒంగోలు కలెక్టరేట్ వద్ద 12 గంటల మహాధర్నా

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ఉద్యోగ, ఉపాధ్యాయులకు రావలసిన ఆర్థిక బకాయిల వెంటనే ప్రభుత్వం చెల్లించాలని యుటిఎఫ్ రాష్ట్ర గౌరవాధ్యక్షులు కె.శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. ఉద్యోగ ఉపాధ్యాయులకు రావాల్సిన ఆర్థిక బకాయిల సాధన కోసం యుటిఎఫ్ ప్రకాశం జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఒంగోలు కలెక్టరేట్ వద్ద 12 గంటల మహా ధర్నా చేపట్టారు. జిల్లా నలుమూలల నుండి పెద్ద ఎత్తున ఉపాధ్యాయులు పాల్గొని తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. ఈ ధర్నాలో సుమారు 600 మంది ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ధర్నా కార్యక్రమానికి యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు ఓవి వీరారెడ్డి అధ్యక్షత వహించారు. మహా ధర్నాకు మద్దతు తెలియ జేసిన సంయుక్త కిసాన్ మోర్చా జిల్లా కన్వీనర్ చుండూరి రంగారావు మాట్లాడుతూ సమాజాన్ని నిర్మించిన, నిర్మించాల్సిన ఉపాధ్యాయులను ప్రభుత్వం వీధులలోకి తేవడం సమంజసం కాదన్నారు. ఉపాధ్యాయులకు రావాల్సిన బకాయిలు చెల్లించాలని ▶ 2లో



ఒంగోలులో ధర్నాలో భాగంగా సావిత్రిభాయి పూలేకు నివాళులర్పిస్తున్న యుటిఎఫ్ నేతలు



బాపట్లలో మాట్లాడుతున్న వెంకటేశ్వర్లు

ఆర్థిక బకాయిలు చెల్లించండి

(మొదటిపేజీ తరువాయి)

కోరారు. ఆల్ పెన్షనర్స్, ఎంప్లాయిస్ జిల్లా గౌరవాధ్య క్షులు ఏవి.పుల్లారావు మాట్లాడుతూ సమాజాన్ని తీర్చిదిద్దే ఉపాధ్యాయులను ఈ విధమైన వేధింపులకు గురి చేయడం సరైన విధానం కాదన్నారు. యుటిఎఫ్ రాష్ట్ర మాజీ కార్యదర్శి మీగడ వెంక టేశ్వరరెడ్డి మాట్లాడుతూ ఒక పక్క అంగన్‌వాడీ వర్కర్లు, మరో వైపు సమగ్ర శిక్ష కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్, పార్ట్ టైం ఉద్యోగుల ధర్నాలు, నిరసనలతో రాష్ట్ర మొత్తం నిరసనలతో ఆందోళనగా మారి పోయిందన్నారు. యుటిఎఫ్ రాష్ట్ర అధ్య క్షులు ఎన్.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఎవరైతే పాత పెన్షన్ ఇస్తామని మేని ఫెస్టోలో చేరుస్తారో వారికే తమ ఓట్లని తెలియజేశారు. ఈ నెల 9, 10 తేదీలలో విజయవాడ ధర్నా చౌక్ సెంటర్లో 36 గంటల మహా ధర్నా జరిపి ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి డి.వీరాంజనేయులు, జిల్లా గౌరవాధ్య క్షులు ఎస్.రవి మాట్లాడారు.

ధర్నాకు దామచర్ల సంఘీభావం

యుటిఎఫ్ జిల్లా కమిటీ ఆధ్వర్యం లో ఒంగోలు కలెక్టరేట్ వద్ద జరిగిన మహాధర్నాకు టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు సంఘీభావం ప్రకటించారు. కార్యక్రమంలో జిల్లా సహాధ్యక్షులు ఎస్‌కె అబ్దుల్ హై, జిల్లా కార్యదర్శులు నల్లూరి వెంకటేశ్వరరావు, పి ప్రభాకర్, ఎస్‌కె కాజా రహమతుల్లా, బాల వెంకటేశ్వర్లు, డి వెంకట్ రెడ్డి ,వెంకటేశ్వరరావు, పి రమణారెడ్డి, బాబు నాయక్, రాష్ట్ర కౌన్సిలర్ ఎస్ ఉమామహేశ్వరి, శ్రీరాములు, ఝాన్సీ లక్ష్మీబాయి అన్ని మండల శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

శ్వేతపత్రం విడుదల చేయాలి : యుటిఎఫ్

బాపట్ల: రాష్ట్ర ఆర్థిక స్థితి బాగుందని సాక్షాత్తూ అసెంబ్లీలో ముఖ్యమంత్రి ప్రకటిస్తుంటే, ఆర్థిక శాఖ అధికారులు మాత్రం ఆర్థిక పరిస్థితి అస్తవ్యస్తంగా ఉందని చెప్తున్నారని, వాస్తవ పరిస్థితులు ప్రజలకు తెలిసేందుకు ఆర్థిక పరిస్థితిపె శ్వేత పత్రాన్ని విడుదల చేయాలని యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. యుటిఎఫ్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు బుధవారం బాపట్లలో యుటిఎఫ్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జరిగిన 12 గంటల ధర్నాకు వెంకటేశ్వర్లు హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ పాత పెన్షన్ అమలు చేయకుండా, ఉపాధ్యాయులకు ఉపయోగము లేని జిపిఎస్ అనే మరొక కొత్త స్కీమును రాష్ట్ర ప్రభుత్వం తెరపైకి తెచ్చిందన్నారు. రాబోయే ఎన్నికల్లో పాత పెన్షన్ ఇచ్చే ప్రభుత్వాలను సమర్థించాలన్నారు. ఓట్ ఫర్ ఓపిఎస్ నినాదాన్ని యుటిఎఫ్ ఇస్తోందన్నారు. ప్రభుత్వం స్పందించకపోతే జనవరి 9, 10 తేదీల్లో 36 గంటల ధర్నాను రాష్ట్ర కేంద్రం విజయవాడలో నిర్వహిస్తామని వెల్లడించారు. కార్యక్రమంలో తొలుత సావిత్రిబాయి పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. బాపట్ల జిల్లా యూటిఎఫ్ అధ్యక్షులు జే వినయ్ కుమార్ అధ్యక్షత వహించిన ధర్నా కార్యక్రమంలో బాపట్ల జిల్లా యూటీఎఫ్ ప్రధాన కార్యదర్శి అడుగుల శ్రీనివాసరావు, బాపట్ల జిల్లా యూటీఎఫ్ గౌరవాధ్యక్షులు పాపారావు, సహాధ్యక్షులు బిక్షాలబాబు, హరిప్రియ, కోశాధికారి వెంకటేశ్వరరెడ్డి, జనవిజ్ఞానవేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుర్రా రామారావు, యుటిఎఫ్ సీనియర్ నాయకులు నూతలపాటి కోటేశ్వరరావు, వై. భాస్కరరావు, జిల్లా కార్యదర్శులు, రాష్ట్ర కౌన్సిలర్లు, మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బాలల హక్కులపై అవగాహన

ప్రజాశక్తి- యర్రగొండపాలెం

మండల పరిధిలోని వాదంపల్లి, అమానుగుడిపాడు, గుర్రపుశాల గ్రామాలలో సార్డ్స్ సంస్థ ఆధ్వర్యంలోబాలల హక్కులపై బుధవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సార్డ్స్ సంస్థ ప్రతినిధి ఎపిఎం మరియబాబు మాట్లాడుతూ 18 సంవత్సరాలలోపు బాలికలకు బాల్య వివాహాలు చేయకూడదన్నారు. అదే విధంగా చదువుకునేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, నడవడికల గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సార్డ్స్ సంస్థ ప్రతినిధి సుధాకర్ పాల్గొన్నారు.

కలెక్టరేట్ వద్ద ఉద్రిక్తత

(మొదటిపేజీ తరువాయి)

ప్రయత్నం చేయగా అంగన్‌వాడీలు తిప్పికొట్టారు. ఈ సమయంలో పోలీసులు, అంగన్‌వాడీల మధ్య తోపులాట జరిగింది. ఈ తోపులాటలో ఇద్దరు అంగన్‌వాడీ కార్యకర్తలకు స్వల్ప గాయాలయ్యాయి. కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు చీకటి శ్రీనివాసరావు, జివి కొండారెడ్డి, కంకణాల ఆంజనేయులు, ఐద్వా జిల్లా కార్యదర్శి కంకణాల రమాదేవి, పి.కల్పన, సిఐటియు నగర కార్యదర్శి టి.మహేష్, తంబి శ్రీనివాసులు, దామా శ్రీనివాసులు, ఎం.అయ్యపరెడ్డి, అంగన్‌వాడీ యూనియన్ నాయకులు కెవి సుబ్బమ్మ, హేమీమా, ప్రశాంతి,నిర్మల, పద్మ, అంగన్‌వాడీలు పాల్గొన్నారు.

అంగన్వాడీలతో హోరెత్తిన బాపట్ల..

బాపట్ల: జిల్లా నలుమూలల నుండి చేరుకున్న అంగన్‌వాడీలతో బుధవారం బాపట్ల హోరెత్తింది. అంగన్‌వాడీలు సమ్మె 23వ రోజుకు చేరిన నేపథ్యంలో జిల్లా కలెక్టరేట్ ప్రధాన ద్వారం వద్ద బైఠాయించారు. జిల్లాలో 25 మండలాల నుండి బాపట్ల చేరుకున్న అంగన్‌వాడీలతో కలెక్టర్ కార్యాలయం రహదారి రెండు వైపులా గుంటూరు ఫ్లైఓవర్ బ్రిడ్జి చివరి వరకు అంగన్వాడీలతో కిక్కిరిసిపోయింది. అంగన్వాడీలను కలెక్టర్ కార్యాలయంలోకి ప్రవేశించకుండా పెద్ద సంఖ్యలో పోలీసులు మోహరించారు. కలెక్టర్ కార్యాలయం రహదారి వద్దకు సైతం వెళ్లనీయకుండా పోలీసులు ఫ్లైఓవర్ బ్రిడ్జి కింద బారికేడ్లు అడ్డంగా ఏర్పాటుచేసి.. అంగన్‌వాడీలను అడ్డుకున్నారు. 'జిల్లా కలెక్టర్ గారు బయటకు రావాల్సిందే..' అంటూ మధ్యాహ్నం వరకు అక్కడే అంగన్‌వాడీలు బైఠాయించారు. బాపట్ల డిఎస్పీ వెంకటేశులు చొరవతో బాపట్ల ఆర్డీవో జి.రవీందర్ అక్కడికి వచ్చారు. ఆర్డీవోకు అంగన్వాడీలు అర్జీ అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు రాష్ట్ర కార్యదర్శి కె.ధనలక్ష్మి మాట్లాడుతూ ఐదో తేదీ లోపు విధుల్లో చేరకపోతే తొలగిస్తామంటూ బెదిరింపులకు పాల్పడుతున్నారని, తాటాకు చప్పుళ్ల బెదిరింపులకు అంగన్వాడీలు బెదరరన్నారు. తొలుత సావిత్రిబా పూలే చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి పి.రేఖ ఎలిజిబెత్, జిల్లా అధ్యక్షురాలు కె.ఝాన్సీ, సీఐటీయూ జిల్లా అధ్యక్షులు సిహెచ్.మణిలాల్, జిల్లా ప్రధాన కార్యదర్శి సిహెచ్.మజుందార్, జిల్లా ఉపాధ్యక్షులు సిహెచ్.గంగయ్య, కె.వసంతరావు, బాపట్ల అంగన్వాడీ యూనియన్ అధ్యక్షురాలు శైలశ్రీ, సీతామహాలక్ష్మి, వసంత, శ్రీలత, పద్మ, గీత, ప్రజాసంఘాల నాయకులు కె.శరత్, తిరుమలరెడ్డి, బుచ్చిరాజు పాల్గొన్నారు.

'జగనన్న సురక్ష'తో ప్రయోజనం : మేయర్

ప్రజాశక్తి-ఒంగోలు సబర్బన్



మాట్లాడుతున్న మేయర్ గంగాడ సుజాత

జగనన్న ఆరోగ్య సురక్ష ప్రజలకు ఎంతో మేలు చేస్తుందని నగర మేయర్ గంగాడ సుజాత అన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష రెండో విడత కార్యక్రమంలో భాగంగా బుధవారం స్థానిక పదహారవడివిజన్ పోతురాజు పాలెం సచివాలయం పరిధిలో మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ ప్రజల వద్దకు ప్రభుత్వ వైద్యం చేర్చాలనే తలంపుతో రాష్ట్ర ప్రభుత్వం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. అందులో భాగంగా వైద్య సిబ్బంది ప్రజల వద్దకే వెళ్లి వారికి కావాల్సిన వైద్య సేవలు అందిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ వెంకటేశ్వరరావు, స్థానిక కార్పొరేటర్ నాగభూషణం, వైద్య ఆరోగ్యశాఖ అధికారులు, వైద్యులు పాల్గొన్నారు.

పొదిలి : జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ భగీరథ తెలిపారు. పొదిలి-1 సచివాలయం వద్ద జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యసిబ్బంది వైద్యపరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నగర పంచాయతీ కమిషనర్ డానియెల్ జోసఫ్, ఉప్పలపాడు మెడికల్ ఆఫీసర్లు, ఆరోగ్య శాఖ సిబ్బంది, వైసిపి నాయకులు గొలమారి చెన్నారెడ్డి, కల్లం వెంకటసుబ్బారెడ్డిచ గూడూరి వినోద్, సిడిపిఓ సుధామారుతీ, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

క్రికెట్ పోటీలు ప్రారంభం

ప్రజాశక్తి-చీమకుర్తి



క్రికెట్ ఆడుతున్న మారం వెంకారెడ్డి

క్రీడాకారులకు తనవంతు సహకారం అందిస్తానని అద్దంకి నియోజకవర్గ వైసిపి పరిశీలకులు మారంవెంకారెడ్డి తెలిపారు. మండలంలోని పాటిమీద పాలెం అంబేద్కర్ యూత్‌ఫోర్స్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జిల్లాస్థాయి టెన్నీస్ బాల్ క్రికెట్ పోటీలను బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వెంకారెడ్డి మాట్లాడుతూ సంక్రాంతి సందర్భంగా క్రికెట్ పోటీలు నిర్వహించడం అభినందనీయమన్నారు. తొలుత అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు పోకూరి రామకృష్ణారెడ్డి, మేళం వెంకట సుబ్బయ్య ,కూడల అంజయ్య,కె.పెద్ద అంజయ్య,కె. యలమంద, కోటా రాములు, దశరామిరెడ్డి, కమిటీ సభ్యులు కీర్తిపాటి నాని,బిల్లా వెంకటేశ్వర్లు, పులి రాంమాంజి, వెంకటేశ్, చందు, రాజు, బ్రహ్మయ్య, రవితేజ, అరవింద్, సాయి పాల్గొన్నారు.

ప్రజాశక్తి
3
గురువారం 4 జనవరి 2024


చంద్రబాబు బహిరంగ సభను జయప్రదం చేయాలి

ప్రజాశక్తి - గిద్దలూరు

కనిగిరిలో ఈనెల 5న నిర్వహిస్తున్న టిడిపి అధినేత చంద్రబాబు బహిరంగ సభను జయప్రదం చేయాలని టిడిపి గిద్దలూరు నియోజక వర్గ ఇన్‌ఛార్జి, మాజీ ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి తెలిపారు. స్థానిక టిడిపి కార్యాలయంలో ముఖ్యనాయకులతో బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అశోక్‌రెడ్డి మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు బహిరంగ సభకు గిద్దలూరు నియోజక వర్గం నుంచి పెద్ద సంఖ్యలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొని జయప్రదం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాచర్ల మండల పరిశీలకులు మద్దూరి రామకష్ణ, కంభం మండల పరిశీలకులు పి. హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

కనిగిరి : ఈనెల 5న కనిగిరిలో మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్నికల శంఖారావ సభ నిర్వహించనున్నారు. అందుకు సంబంధించిన ఏర్పాట్లు ముమ్మరంగా సాగుతున్నాయి. టిడిపి ఒంగోలు పార్లమెంట్ అధ్యక్షులు నూకసాని బాలాజీ, టిడిపి కనిగిరి నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి ప్రారంభోత్స పనులను ప్రారంభించారు. ఆర్‌డిఒ జాన్ ఇర్విన్ బహిరంగ సభ నిర్వహిస్తున్న ప్రాంతాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా నూకసాని బాలాజీ, డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి మాట్లాడుతూ చంద్రబాబు బహిరంగ సభకు జిల్లా వ్యాప్తంగా లక్ష మందికి పైగా తరలిరానున్నట్లు తెలిపారు. టిడిపి శ్రేణులు అని నియోజకవర్గాల నుంచి జన సమీకరణ చేసి బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షుడు తమ్మినేని శ్రీనివాస రెడ్డి, మండల అధ్యక్షుడు నంబుల వెంకటేశ్వర్లు, నాయకులు రాచమల్ల శ్రీనివాసరెడ్డి, ముచ్చుమారి చెంచిరెడ్డి, షేక్ ఫిరోజ్, షేక్ అహ్మద్,మనోహర్ రావు, చింతలపూడి తిరుపాలు పాల్గొన్నారు.

మార్కాపురం : కనిగిరిలో ఈనెల 5న మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిర్వహిస్తున్న బహిరంగ సభను జయప్రదం చేయాలని మాజీ ఎమ్మెల్యేలు కందుల నారాయణరెడ్డి, జివి. ఆంజనేయులు కోరారు. బుధవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడారు. రాష్ట్ర ప్రజలు వైసిపి ప్రభుత్వంపై ఆగ్రహంతో ఉన్నారని తెలిపారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా రాష్ట్ర ప్రభుత్వాన్ని గద్దించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. ఈ సమావేశంలో టిడిపి రాష్ట్ర వాణిజ్య విభాగం వక్కలగడ్డ మల్లికార్జున, మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ కాకర్ల శ్రీనివాసులు, మార్కాపురం, తర్లుపాడు మండలాల టిడిపి నాయకులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ముత్తుముల అశోక్‌రెడ్డి



ఏర్పాట్లను పరిశీలిస్తున్న టిడిపి నాయకులు

పామూరు : కనిగిరిలో ఈనెల 5న నిర్వహిస్తున్న చంద్రబాబు నాయుడు బహిరంగ సభను జయప్రదం చేయాలని పామూరు పరిశీలకుడు రమణారెడ్డి కోరారు. మండల పరిధిలోని కంబాలదిన్నె, బోట్లగూడూరు పంచాయతీల్లో బుధవారం ఇంటింటీ ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా రామారెడ్డి మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు బహిరంగ సభలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పెద్దసంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు పువ్వాడ వెంకటేశ్వర్లు, రైతు నాయకులు రమణయ్య , అడుసుమల్లి ప్రభాకర్ అడుసుమల్లి నరసింహారావు గుంటుపల్లి దశరథ రాములు, సయ్యద్ అమీర్‌బాబు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

వెలిగండ్ల : కనిగిరిలో ఈనెల 5న మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిర్వహిస్తున్న ఎన్నికల శంఖారావ బహిరంగ సభను జయప్రదం చేయాలని టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ముత్తార్ తెలిపారు. టిడిపి నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు ముత్తిరెడ్డి వెంకటరెడ్డి, టిడిపి జిల్లా అధికార ప్రతినిధి గవదగట్ల హరికష్ణ, టిడిపి నియోజకవర్గ నాయకులు శ్యామల కాశిరెడ్డి, దొడ్డ వెంకటసుబ్బారెడ్డి, నియోజకవర్గ రైతు అధ్యక్షుడు కేలం ఇంద్రభూపాల్‌రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి గోన ప్రతాప్,ఉపాధ్యక్షుడు మొటాటి వెంకటసుబ్బారెడ్డి, మండల తెలుగుయువత అధ్యక్షుడు కర్నాటి భాస్కర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

హనుమంతునిపాడు : మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కనిగిరిలో ఈనెల 5న నిర్వహిస్తున్న ఎన్నికల శంఖారావ సభను జయప్రదం చేయాలని టిడిపి మండల అధ్యక్షుడు సానికొమ్ము తిరుపతిరెడ్డి,క్లస్టర్ ఇన్‌ఛార్జి గాయం తిరుపతిరెడ్డి కోరారు. స్థానిక టిడిపి కార్యాలయంలో బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి అన్ని వర్గాల ప్రజలను మోసం చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మురహరి నరసయ్య, గాయం రామిరెడ్డి, తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి ముచ్చా రంగ సాయి యాదవ్, చీకటి వెంకటసుబ్బయ్య, గంగిరెడ్డి రమేష్ రెడ్డి,కోటపాటి శేషయ్య, చావలి వెంకటేశ్వర్లు, కందుల వెంకటసుబ్బారెడ్డి, బలసాని కోటయ్య పాల్గొన్నారు.

పొదిలి : కనిగిరిలో ఈనెల 5న నిర్వహిస్తున్న మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు బహిరంగ సభను జయప్రదం చేయాలని వినుకొండ మాజీ ఎమ్మెల్యే జివి. ఆంజనేయులు, మార్కాపురం మాజీ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి కోరారు. పొదిలి, కొనకనమిట్ల మండలాల ముఖ్య కార్యకర్తలతో బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు బహిరంగ సభను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు దొడ్డపునేని రాజనాయుడు, పొదిలి మండల పరిశీలకులు గోవిందరెడ్డి, పమిడి రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

కారు, బైకు ఢీకొని..
తండ్రి, కొడుకు మృతి

ప్రజాశక్తి-మార్కాపురం రూరల్

బైకు, కారు ఢీకొన్న ఘటనలో తండ్రి, కొడుకు మృతి చెందారు. ఈ ఘటన మండల పరిధిలోని మిట్టమిద్దపల్లి గ్రామసమీపంలో అమరావతి, అనంతపురం జాతీయ రహదారిపై బుధవారం చోటు చేసుకుంది. ఈ ప్రమాదంలో కంభం పట్టణానికి చెందిన సొరకాయల బుజ్జి(32), ఆయన సొరకాయల ఫణీంద్ర(10) మృతిచెందారు. అందిన వివరాల ప్రకారం.. తన కుమారుడు ఫణీంద్ర ఆయాసంతో తీవ్ర ఇబ్బంది పడుతుంటడంతో బుజ్జి బైకుపై పల్నాడు జిల్లా వెల్దుర్తిలోని ఓ హాస్పిటల్‌కు తీసుకెళ్లాడు. అక్కడ డాక్టర్ వద్ద చూపించి మందులు తీసుకొని స్వగ్రామానికి బయలు దేరాడు. ఘటనా స్థలం వద్దకు వచ్చేసరికి బైకును కారు ఢీకొంది. దీంతో తండ్రి,కుమారుడు అక్కడిక్కడే మృతిచెందాడు. స్థానికులు ఈ విషయం గురించి పోలీసులకు సమాచారం అందించారు. హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాసరావు ఘటనా స్థలాన్ని పరిశీలించాడు. మృతుల కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. మృతదేహాలను పోస్టు మార్టం నిమిత్తం మార్కాపురం ప్రభుత్వ జిల్లా వైద్యశాలకు తలిరంచారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

అక్రమ కేసు ఎత్తివేయాలని వినతి

ప్రజాశక్తి-సిఎస్ పురంరూరల్

తమపై అక్రమంగా పెట్టిన కేసుపై విచారించి తమకు న్యాయం చేయాలని మండల పరిధిలోని ఆశంవారి పల్లి గ్రామానికి చెందిన నడింపల్లి వీరబ్రహ్మం, ఎడవల్లి ఓబులమ్మ, నడింపల్లి సుబ్బయ్య నాగుల్ మీరాను వేడుకున్నారు. తహశీల్దారును బుధవారం కలిసి ఈ మేరకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెద్ద గోగులపల్లి రెవెన్యూలో పశువుల మేత భూమిలో ఎవరో చెట్లు తొలగిస్తే తాము తొలగించామంటూ తమ పై కేసు పెట్టినట్లు తెలిపారు. ఎవరో చేసిన తప్పును మాపై రుద్ది విఆర్ఓ రిపోర్టు తయారు చేసినట్లు తెలిపారు. ఆ రిపోర్టుపై తహశీల్దారు సంతకం చేసి పోలీసులు ఇచ్చినట్లు తెలిపారు. పోలీసులు తమను అరెస్టు చేస్తామని చెబుతున్నారని తెలిపారు. తమ పెట్టిన కేసును ఉపసంహరించి తమ న్యాయం చేయాలని వారు తహశీల్దారు కోరారు.

పశువులకు టీకా వేయించాలి

ప్రజాశక్తి-మద్దిపాడు

గాలి కుంటు సోకకుండా పశువులకు తప్పని సరిగా టీకా వేయించాలని జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డా.కె.బేబీ రాణి తెపారు. మండల పరిధిలోని దొడ్డవరప్పాడు, వెల్లంపల్లి గ్రామాల్లో గాలికుంటు వ్యాధి నివారణకు పశువులకు బుధవారం టీకాలు వేశారు. ఈ కార్యక్రమాన్ని బేబీరాణి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఈ నెల 2 నుంచి 31 వరకూ గాలికుంటూ వ్యాధి నిరోధక టీకాలు వేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సంచాలకులు డాక్టర్ పద్మావతి, పశువైద్యాధికారి డాక్టర్ మాధవి, గ్రామ సర్పంచి బెజవాడ శ్రీరామమూర్తి, గ్రామ నాయకులు, పశుసంవర్ధక శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వైసిపి కార్యాలయానికి శంకుస్థాపన

ప్రజాశక్తి-దర్శి

స్థానిక పొదిలిలో నూతనంగా నిర్మిస్తున్న వైసిపి కార్యాలయ భవన నిర్మాణానికి వైసిపి మండల అధ్యక్షుడు వెన్నపూస వెంకటరెడ్డి బుధవారం శంకుస్థాపన చేశారు. జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ దర్శి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యాలయాన్ని నిర్మిస్తున్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండల అధ్యక్షుడు వెన్నపూస వెంకటరెడ్డి, షేక్ కార్పొరేషన్ డైరక్టర్ ఎస్ఎం.బాషా, పిఎసిఎస్ చైర్మన్ వేమిరెడ్డి చెన్నారెడ్డి, నాయకులు మేడగం పుల్లారెడ్డి, కుందురు నరసింహారెడ్డి, కొల్లా విజయభాస్కర్, బాపిరెడ్డి, మాజీ ఎంపిపి ఇత్తడి దేవదానం, వెంకటరెడ్డి,శ్రీనివాసరెడ్డి, వైసిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మాట తప్పడం..
జగన్‌కు అలవాటే : స్వామి

శింగరాయకొండ : ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికి మాట తప్పడం అలవాటుగా మారిందని కొండపి ఎమ్మెల్యే డాక్టర్ డోలాశ్రీ బాల వీరాంజనేయస్వామి తెలిపారు. శింగరాయకొండలోని మదీనా వీధిలో బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఇంటింటికీ తిరిగి టిడిపి ప్రభుత్వం అధికారంలోకి అమలు చేసే పథకాల గురించి ప్రజలకు వివరించారు. అదేవిధం ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఓ మహిళ మాట్లాడుతూ తనకు గతంలో వితంతువు పింఛను వచ్చేదని, ప్రస్తుతం నిలుపుదల చేసినట్లు తెలిపింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వస్తే అందరీ సమస్యలను పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు వేల్పుల సింగయ్య, చీమకుర్తి కష్ణ, కూనపురెడ్డి వెంకటసుబ్బారావు, షేక్‌సంధాని బాషా, షేక్ సనావుల్లా, షేక్ యస్ధాని, మించల బ్రహ్మయ్య, సుదర్శి ప్రసాదరావు, నక్కా బ్రమేశ్వరరావు, ఓలేటి రవిశంకర్‌రెడ్డి, ఇమ్మడిశెట్టి రామారావు పాల్గొన్నారు.

రైతులకు అవగాహన

పొదిలి : ప్రభుత్వం కందులకు క్వింటా మద్దతు ధర రూ.7 వేలు ప్రకటించినట్లు జిల్లా వ్యవసాయాధికారి శ్రీనివాసరావు తెలిపారు. మండలంలోని తలమళ గ్రామ రైతు భరోసా కేంద్రంలో కందుల కొనుగోలుపై రైతులకు అవగాహన కల్పించారు. అనంతరం ఆయన కంది పంటను పరిశీలించి రైతులకు సూచనలు చేశారు. ఈ సందర్భంగా సివిల్ సప్లయ్ డిఎం గ్లోరియా కందులకు ప్రభుత్వం మద్దతు ధర క్వింటాకు రూ.7 వేలు ప్రకటించినట్లు తెలిపారు. మరో రూ.500 అదనంగా ఇవ్వడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి జైనులాబ్దిన్, వ్యవసాయ శాఖ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

సావిత్రిబాయి పూలేకి ఘన నివాళి

ప్రజాశక్తి-శింగరాయకొండ

శింగరాయకొండలోని పిఎన్‌సిఎ గ్రూప్ ఆఫ్ కాలేజెస్‌లో భారతదేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే జయంతి నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సీనియర్ లెక్చరర్ పల్లవి అధ్యక్షత వహించారు. తొలుత సావిత్రి బాయి పూలే చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళుర్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ ఎన్.గీతారాణి, జువాలజీ లెక్చరర్ మహిమ, కామర్స్ లెక్చరర్ ప్రసాద్, ఫిజికల్ డైరెక్టర్ శివ, ఫిజిక్స్ సెలక్షన్ రాము తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా శింగరాయకొండలోనిఅంబేద్కర్ విగ్రహం వద్ద అంబేద్కర్ పీపుల్స్ జెఎసి జాతీయ అధ్యక్షుడు అంబటి కొండలరావు ఆధ్వర్యంలో సావిత్రి బాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళుర్పించారు.

కొండపి : మండల పరిధిలోని కె.ఉప్పలపాడు జడ్‌పిహెచ్ స్కూల్‌లో సావిత్రి బాయి పూలే జయంతి పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సుసన్న కుమార్ ఆధ్వర్వంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. అదేవిధంగా మండలంలోని ముప్పవరం హైస్కూల్ లో సావిత్రి బాయి పూలే జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

యర్రగొండపాలెం : స్థానిక మదర్ థెరిస్సా నర్సింగ్ కళాశాలలో మొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మదర్ థెరిస్సా నర్సింగ్ కళాశాల కరస్పాండెంట్ వెంకటేశ్వర్లు నాయక్ , అధ్యాపకులు రామారావు, బుజ్జా నాయక్, విజయలక్ష్మి, పావని, సుజాత మేరి, అంజి, యూసూబ్ పాల్గొన్నారు.



శింగరాయకొండలో నివాళులర్పిస్తున్న ప్రిన్సిపల్ గీతారాణి

సిఎస్.పురం : కదిరి వెంకట నరసయ్య, లక్ష్మమ్మ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్లస్‌లో సావిత్రిబాయి పూలే జయంతి నిర్వహించారు.ఈ సందర్భంగా ఇంటర్మీడియట్ విద్యార్థులు మహిళా ఉపాధ్యాయులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపక బందం, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

చీమకుర్తి : సావిత్రిబాయి పూలే ఆశయాలు అందరికీ స్ఫూర్తిదాయకమని జెవివి జిల్లా గౌరవాధ్యక్షుడు డాక్టర్ బి.జవహర్ తెలిపారు. స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళుర్పించారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సుబ్రహ్మణ్యం అధ్యక్షతన సభ నిర్వహించారు. సభలో డాక్టర్ జవహర్ మాట్లాడుతూ భారతదేశంలో మొదటి మహిళా ఉపాధ్యాయురాలుగా సావిత్రిబాయి పూలే అన్ని వర్గాల అభ్యున్నతికి కృషి చేశారన్నారు. అనంతరం డాక్టర్ జవహర్ చేతుల మీదుగా విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ నాయకుడు శ్రీరాములు, ఉపాధ్యాయుడుఎన్.సుబ్బారావు పాల్గొన్నారు.

నిర్లక్ష్యం చేస్తే మూల్యం చెల్లించక తప్పదు

◆ సిఐటియు రాష్ట్ర కార్యదర్శి కె ఉమామహేశ్వరవు ◆ మోకాళ్లపై మునిసిపల్ కార్మికుల నిరసన



ధర్నావద్ద మాట్లాడుతున్న కె ఉమామహేశ్వరరావు

ప్రజాశక్తి - చీరాల

మున్సిపల్ కార్మికుల సమస్యలను పరిష్కరించకుండా నిర్లక్ష్యం చేస్తే ప్రభుత్వం రానున్న రోజుల్లో మూల్యం చెల్లించుకోక తప్పదని సిఐటియు రాష్ట్ర కార్యదర్శి కె ఉమామహేశ్వరరావు హెచ్చరించారు. స్థానిక మున్సిపల్ కార్యాలయం వద్ద కార్మికుల ధర్నా శిభిరంలో ఆయన బుదవారం మాట్లాడారు. వారం రోజులకుపైగా నిరసన చేస్తుంటే ప్రభుత్వానికి పట్టడం లేదని అన్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలని కార్మికులు చేపట్టిన సమ్మె 9వ రోజుకు చేరింది. స్థానిక మున్సిపల్ కార్యాలయం వద్ద ఒంటి కాలుపై నిలబడి తమ నిరసన తెలిపారు. మున్సిపల్ కార్మికులు చేపట్టిన నిరవధిక సమ్మెలో బుధవారం నుండి ఏఐటీయూసీకి సంబంధించిన కార్మికులు కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిఐటియు, ఏఐటీయూసీ నాయకులు మాట్లాడారు. ప్రభుత్వం కార్మిక సంఘాల ప్రతినిధులతో చర్చలు జరపాలని కోరారు. ప్రధాన సమస్యలు ఏవి పరిష్కరరించకుండా కాలయాపన చేస్తుందని అన్నారు. ఒకవైపు కార్మిక సంఘాలతో చర్చలు జారుపుతూనే మరోవైపు కార్మికుల సమ్మె పట్ల నిరంకుశంగా వ్యవహరిచడం దారుణం అన్నారు. కరోనా విపత్కర పరిస్థితిలో ప్రాణాలకు తెగించి వీధులను శుభ్రం చేసి కరోనాను ఎదుర్కోవడంలో కీలక పాత్ర పోషించిన పారిశుద్య కార్మికులను ఫ్రంట్ లైన్ వారియర్స్ అంటూ కీర్తించిన ప్రభుత్వం ఇప్పుడు ఎందుకు నిర్లక్ష్యం చేస్తుందని ప్రశ్నించారు. అప్పట్లో అవార్డులు ఇచ్చిన ప్రభుత్వం ఇప్పుడెందుకు పట్టించుకోవడం లేదని అన్నారు. తాజాగా నిర్బంధ చర్యలకు పూనుకోవడం, పోటీ కార్మికులను తీసుకురావడం, సమ్మెను విచ్ఛిన్నం చేసే కుట్రలు చేయడం హేయమైన చర్యని అన్నారు. కార్యక్రమంలో సీఐటీయు అధ్యక్షులు ఎన్ బాబురావు, ఏఐటీయూసీ నాయకులు బి సాంయేల్, ఎ బాబురావు, కోటిదాసు, మున్సిపల్ వర్కర్స్ ఫెడరేషన్ కార్యదర్శి నూతలపాటి రాజు, అధ్యక్షులు ఎండ్లూరు సింగయ్య, డొక్కా మాల్యాద్రి, మేరమ్మ, మానికల శంకర్, బడుగు కుమారి, గూడూరు కోటేశ్వరమ్మ, వై సంధ్యా, బి విజయమ్మ, సిరీషా, తిరుపతమ్మ, యశోద, సుబ్బమ్మ, ఆంజనేయులు, రేణుమాల నసాగరాజు, గూడూరు శిరీష, పద్మ పాల్గొన్నారు. ఏఐటీయూసీ నాయకులు మాల్యాద్రి, మేరమ్మ, ప్రజాసంఘాలు నాయకులు జె కుమార్, టి విజయ్, జి ఇమ్మనియేలు మద్దతు తెలిపారు.

బాపట్ల : పురపాలక సంఘం ఇంజనీరింగ్ విభాగంలో పనిచేస్తున్న మున్సిపల్ కార్మికుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరుతూ మున్సిపాలిటీ ఇంజనీరింగ్ విభాగం కార్మికులు బుధవారం సమ్మెకు దిగారు. సానుకూలంగా పరిష్కరించే వరకు విధులకు హాజరయ్యేది లేదని నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. కార్మికులకు సిఐటియు నాయకులు శరత్ సంఘీబావం తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా కార్మికుల సమస్యలపై చర్చలు విఫలం కావడంతో కార్మికులు సమ్మె బాట పట్టాల్సి వచ్చిందని అన్నారు. మున్సిపల్ ఇంజనీరింగ్ విభాగంలో విద్యుత్తు, ఇతర విధులు నిర్వర్తించే కార్మికులకు, పారిశుద్ధ్య కార్మికులకు అదనంగా అందించే రిస్క్ అలవెన్స్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కరించేవరకు సమ్మె కొనసాగుతుందని అన్నారు. కార్యక్రమంలో హరిబాబు, రేణుక, సాంబిరెడ్డి పాల్గొన్నారు.



బాపట్లలో ర్యాలీ నిర్వహిస్తున్న మున్సిపల్ కార్మికులు

సావిత్రిబాయి పూలే స్ఫూర్తితో చదువుదాం



సావిత్రీభాయిపూలే చిత్రపటానికి ఎస్ఎఫ్ఐ నేతల నివాళి

ప్రజాశక్తి - బాపట్ల రూరల్

ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో స్థానిక సాంఘిక సంక్షేమ బాలికల వసతి గృహంలో సావిత్రి బాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఆర్య మాట్లాడుతూ ఆధునిక భారతదేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే అన్నారు. మహిళాభ్యున్నతికి పాటు పడ్డారని అన్నారు. చదువు ద్వారానే మహిళా ప్రగతి సాధ్యమవు తుందని అన్నారు. నాటి సామాజిక పరిస్థితులకు వ్యతిరేకంగా అనేక పోరాటాలు చేసారని అన్నారు. జ్యోతిబాపూలే అడుగు జాడల్లో పురుషాధిక్యత, అస్పృశ్యత వంటి దురాచారాలకు వ్యతిరేకంగా వేసిన అడుగులు నేడు ఎస్ఎఫ్ఐ కొనసాగిస్తుందని అన్నారు. నేటి ఆడపిల్లలు చదువుకుంటున్నారంటే సావిత్రిబాయి పూలే కృషి ఫలితమని గుర్తు చేశారు. సావిత్రిబాయి పూలే త్యాగాలను స్ఫూర్తిగా తీసుకొని ఆడపిల్లలు చదువులో ముందుకు వెళ్లాలన్నారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఎన్ శివ శంకర్, జిల్లా ఉపాధ్యక్షులు మనోజ్ కుమార్, హాస్టల్ వార్డెన్ పాల్గొన్నారు.

రేపల్లె : మహారాష్ట్రలోని సతారా జిల్లాలో జన్మించిన సావిత్రిబాయి పూలే జీవితం నేటి మహిళా లోకానికి ఆదర్శనీయమని, స్త్రీలపట్ల సమాజం చూపుతున్న లింగ వివక్షతకు వ్యతిరేకంగా పోరాటం చేస్తున్నటువంటి మహాత్మ జ్యోతిబాపూలేను వివాహం చేసుకున్న అనంతరం తన జీవితంలో 52ప్రత్యేక బాలికల పాఠశాలలను ఏర్పాటు చేసి దేశంలో తొలి మహిళా ఉపాధ్యాయురాలుగా కీర్తిని ఘడించారని జై భీమ్ రావు భారత్ పార్టీ జిల్లా అధ్యక్షులు దోవా రమేష్ రాంజీ కొనియాడారు. సావిత్రిబాయి పూలే 193వ జయంతి భారత్ పార్టీ కార్యాలయంలో బుధవారం నిర్వహించారు. పూలే దంపతుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పోతారులంక శివ, వెంకటేశ్వరరావు, నేరుసు వెంకటరావు నాయుడు, పేర్లి మోజస్ బాబు, ముసలయ్య పాల్గొన్నారు.

సంతమాగులూరు : మహిళల హక్కుల కోసం తన జీవితం మొత్తాన్ని త్యాగం చేసిన ఆదర్శమూర్తి సావిత్రిబాయి పూలే అని ఎంఇఒ వేమవరపు కోటేశ్వరరావు అన్నారు. సావిత్రి బాయి పూలే జయంతి సందర్భంగా కాలనీ పాఠశాలలో సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూల దండలు వేసి ఘనంగా నివాళులర్పించారు. 3, 4, 5తరగతుల విద్యార్థులకు టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. బహుమతులు అందజేశారు. ఉపాధ్యాయుల ఘనంగా సన్మానించారు. బాలికలను పాఠశాలకు క్రమం తప్పకుండా పంపాలని సూచించారు. చదువులపట్ల ప్రోత్సహించాలని అన్నారు. కార్యక్రమంలో హైస్కూలు హెచ్ఎం పి సుధారాణి, సిహెచ్ హరినారాయణ కృష్ణ, ఎంఈఓ 2 డి దినేష్ కుమార్, పి



సంతమాగులూరులో ఉపాధ్యానీలకు సన్మానం

చంద్రబాబు సమక్షంలో టిడిపిలో చేరిక

ప్రజాశక్తి - కర్లపాలెం

మంగళగిరి టిడిపి కార్యాలయంలో చంద్రబాబు సమక్షంలో కర్లపాలెం జడ్పిటిసి పిట్టల వేణుగోపాలరెడ్డి, యారం ప్రసాద్, షైక్ కాలీషా, డి కృష్ణ మూర్తి రాజు, పృథ్వీ రాజు, వెంకటేశ్వర రాజు బుధవారం టిడిపిలో చేరారు. టిడిపి బాపట్ల ఇంచార్జ్ వేగేశన నరేంద్ర వర్మ చేతుల మీదుగా పిట్ల వేణుగోపాలరెడ్డి అనుచరులకు టిడిపి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వేగేశన నరేంద్ర వర్మ మాట్లాడుతూ వైసిపీ ప్రభుత్వంలో అరాచకాలు ఎక్కువ అవ్వటంతో అవి నచ్చక వేణుగోపాల రెడ్డి టిడిపిలో చేరడం హర్షణీయమని అన్నారు. ప్రజాసేవ చేయడం కోసమే రాజకీయాలు ఉండాలని అన్నారు. విలువలు లేని రాజకీయాలు వుండకూడదని అన్నారు. బాపట్లలోని వైసిపీ నాయకులు దోచుకోవడం, దాచుకోవడమే చేస్తున్నారని అన్నారు. ప్రజల క్షేమం పట్టవన్నారు. జెడ్పిటిసి వేణుగోపాలరెడ్డి మాట్లాడుతూ టిడిపి జాతీయ అధ్యక్షులు చంద్రబాబు ఒక విజన్ కలిగిన నాయకుడని అన్నారు. అలాంటి నాయకుడు రాష్ట్రానికి ఎంతో అవసరమని అన్నారు. టిడిపి గెలుపుకోసం కష్టపడి పని చేస్తానని అన్నారు. చంద్రబాబు ప్రకటించిన మేనిఫెస్టో అన్ని వర్గాల అభివృద్ధికి అనువైనదని అన్నారు. విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరారు. నరేంద్రవర్మను అఖండ మెజారిటీతో గెలిపించడనికి కృషి చేస్తానని అన్నారు.



చంద్రబాబు సమక్షంలో టిడిపిలో చేరిన వేణుగోపాలరెడ్డి

నీలంకు ఆహ్వానం

ప్రజాశక్తి - చీరాల

మాజీ కేంద్ర మంత్రి జెడి శీలం కాంగ్రెస్ అధిష్టానం ఆదేశాల మేరకు పార్టీని బలోపేతం చేసే దిశగా వివిధ ప్రాంతాలు తిరుగుతున్నారు. కాంగ్రెస్ మాజీ నాయకులను కలుస్తున్నారు. చీరాల ప్రాంతంలోని దళిత క్రైస్తవుల నాయకుడు నీలం శామ్యూల్ మొజేస్ ఇంటికి బుధవారం వచ్చారు. గతంలో కాంగ్రెస్‌లో చురుకైన నాయకులు పార్టీలో చేరటం వలన దళిత క్రైస్తవులు, మైనారిటీలకు అండగా వుంటారని అన్నారు. కాంగ్రెస్ బలపడుతుందని చెప్పారు. కాంగ్రెస్‌లో చేరవలసినదిగా ఆహ్వానించారు. జెడీ శీలం ప్రతిపాదనపై నీలం శ్యాం మాట్లాడుతూ దళిత నాయకులు, దళిత క్రైస్తవులు, తన శ్రేయోభిలాషులతో చర్చించి నిర్ణయాన్ని ప్రకటిస్తానని చెప్పారు.



నీలం శ్యామ్‌ను పలకరిస్తున్న జెడి శీలం



ఎంఎల్ఎ కోన రఘుపతి వినతి పత్రం ఇస్తున్న ఆటో వర్కర్స్

ఎమ్మెల్యేకు ఆటోవర్కర్ల వినతి

ప్రజాశక్తి - బాపట్ల

ఆటో కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఆటో వర్కర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో ఎంఎల్ఎ కోన రఘుపతికి బుధవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆటో వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు బి బుచ్చిరాజు మాట్లాడుతూ ఆటో వర్కర్స్ పెట్రోల్, డీజిల్ ధరలు, ఆర్టీఒ అపరాధ రుసుం, ప్రభుత్వం పెంచిన టాక్స్ లతో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. రాష్ట్రంలో ఆటో కార్మికుల సమస్యల పరిష్కారానికి వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేసి సంక్షేమ పథకాల అమలు చేయాలని కోరారు. కార్యక్రమంలో స్థానిక పాత బస్టాండ్ ఆటో యూనియన్ అధ్యక్షులు వాసు, రామకృష్ణ, కిషోర్ పాల్గొన్నారు.



డిఎం అండ్‌హెచ్ఒ విజయమ్మకు ల్యాబ్‌టెక్నీషియన్ల సత్కారం

ల్యాబ్ టెక్నీషియన్లు కీలకం

ప్రజాశక్తి - బాపట్ల

ప్రభుత్వ ప్రజారోగ్య విభాగంలో ల్యాబ్ టెక్నీషియన్లు పాత్ర అత్యంత కీలకమైందని జిల్లా వైద్య ఆరోగ్య అధికారి ఎస్ విజయమ్మ అన్నారు. వైద్య ఆరోగ్య జిల్లా కార్యాలయంలో బుధవారం జరిగిన ల్యాబ్ టెక్నీషియన్ల నెలవారి సమీక్ష సమావేశంలో ఆమె మాట్లాడారు. ప్రభుత్వం ప్రజలకు అందించే వైద్య ఆరోగ్య సేవల్లో ల్యాబ్ టెక్నీషియన్లు వ్యాధులు నిర్ధారించడంలో అత్యంత నైపుణ్యంతో చురుకుగా పనిచేస్తున్నారని అన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను పూర్తి చేయాలని అన్నారు. ల్యాబ్ టెక్నీషియన్ల యూనియన్ జిల్లా అధ్యక్షులు భయ్యా శంకర్ మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ల్యాబ్ లలో సరైన వసతులు కల్పించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రజలకు అందించే 64రకాల వైద్య పరీక్షలను చేసేందుకు అవసరమైన పరికరాలు సమకూర్చాలని కోరారు. ప్రతి ల్యాబ్లో ఒక రిఫ్రిజిరేటర్, సెంట్రిఫ్యూజ్ మిషన్ అవసరం ఉందన్నారు. ఇవి లేకపోవడంతో పిహెచ్‌సీల్లో కొన్ని రకాల రసాయనాలు పాడయ్యే అవకాశం ఉందని ఆమె దృష్టికి తెచ్చారు. సమస్యను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారంకు కృషి చేస్తానని అన్నారు. ఈ సందర్భంగా ల్యాబ్ టెక్నీషియన్ల అసోసియేషన్ ప్రతినిధులు ఆమెను దుశ్శాలువతో ఘనంగా సన్మానించారు.



చంద్రబాబును కలిసి టిడిపి ఇన్‌చార్జి ఎంఎం కొండయ్య

చంద్రబాబును కలిసిన కొండయ్య

ప్రజాశక్తి - చీరాల

టిడిపి ఇన్చార్జ్ ఎంఎం కొండయ్య యాదవ్ ఆధ్వర్యంలో టిడిపి జాతీయ అధ్యక్షులు చంద్రబాబు సమక్షంలో బుధవారం వంద మందికిపైగా టిడిపిలో చేరారు. వీరిలో 30మంది ఆర్ఎంపీలు ఉండగా 40మంది మైనారిటీ నాయకులు, 10మంది వైశ్య ప్రముఖులు, 15మంది రెడ్లు, 35మంది ఇతరులు ఉన్నట్లు కొండయ్య తెలిపారు. కొత్తగా పార్టీలో చేరిన వారికి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. రానున్న ఎన్నికల్లో టిడిపిని గెలిపించేందుకు అన్ని వర్గాల ప్రజలను కలుపుకొని వెళ్లాలని సూచించారు. మేనిఫెస్టోను వివరించాలని చెప్పారు. కొండయ్యను అభినందించారు.

మోకాళ్లపై నిల్చొని నిరసన

ప్రజాశక్తి-చీమకుర్తి

సమ్మెలో భాగంగా మున్సిపల్ కార్మికులు మోకాళ్లపై నిల్చొని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ యూనియన్ (సిఐటియు) జిల్లా ఉపాధ్యక్షుడు ఇట్టా నాగయ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఓ వైపు కార్మికులతో నమ్మకంగా చర్చలు జరుపుతూనే మరోవైపు వారిపై నిర్బంధాన్ని ప్రయోగిస్తుందన్నారు. చీమకుర్తిలో శాంతియుతంగా నిరసన తెలుపుతున్న కార్మికులను అరెస్టు చేయడమే అందుకు నిదర్శనమన్నారు. ప్రభుత్వం పారిశుధ్య కార్మికులను అరెస్టు చేయడమంటే పిచ్చుక మీద బ్రహ్మాస్త్రమేనన్నారు.ప్రభుత్వం భేషజాలకు పోకుండా కార్మికుల సమస్యలను పరిష్కరిం చాలన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు పి.ఏడుకొండలు, పి.పద్మ, తప్పెట నరసయ్య, కోటేశ్వరి, చెన్నమ్మ, రాధ, సురేఖ, వెంకటేశ్వర్లు, బ్రహ్మయ్య, విజయ, గోవిందు, దాసు, పారిశుధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.



చీమకుర్తిలో మోకాళ్ల పై నిల్చొని నిరసన తెలుపుతున్న కార్మికులు


మర్కాపురంలో నిరసన తెలుపుతున్న కార్మికులు

మార్కాపురం రూరల్ : సమ్మెలో భాగంగా మున్సిపల్ కార్మికులు అన్ని రకాల సేవలను స్తంభింపజేశారు. సిఐటియు ఆధ్వర్యంలో మున్సిపల్ కార్మికులు నిర్వహిస్తున్న సమ్మెకు మద్దతుగా ఎఐటియుసి అనుబంధ సంఘం పారిశుధ్యకార్మికులు బుధవారం విదులు బహిష్కరించారు. కార్మికుల సమ్మెలకు ఎఐటియుసి జిల్లా నాయకులు అందే నాసరయ్య, సిఐటియు జిల్లా నాయకులు దగ్గుపాటి సోమయ్య సంఘీభావం తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మున్సిపల్ కార్మికుల పట్ల తీవ్ర నిర్లక్ష్య వైఖరితో వ్యవహరిస్తుందన్నారు. కార్మికులకు సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి కార్మికుల సమస్యలు పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇంజినీరింగ్ కాంట్రాక్ట్ కార్మికుల యూనియన్ జిల్లా అధ్యక్షుడు కె. సుబ్బరాయుడు, మార్కాపురం యూనియన్ నాయకులు గొట్టం హరికష్ణ, మహేష్, ఇమామ్ సాహెబ్, సలాం ఖాన్, వెంకట సుబ్బయ్య ,బ్రహ్మం, శానిటరీ వర్కర్స్ యూనియన్ నాయకులు వేమా వెంకటేశ్వర్లు, హరి, గొట్టిముక్కల బాబు, ఎఐటియుసి జిల్లా నాయకులు ఎస్కె. కాసిం తదితరులు పాల్గొన్నారు.

అక్రమ అరెస్టులు దారుణం : డివైఎఫ్ఐ

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

మెగా డిఎస్సి విడుదల చేయాలని కోరుతూ విజయవాడలో విద్యా శాఖ మంత్రి బొత్స సత్యనారాయణ కార్యాలయ ముట్టడి కార్యక్రమంలో విద్యార్థి నేతలను పోలీసులు అక్రమంగా అరెస్టు చేయటం దారుణమని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కెఎఫ్.బాబు తెలిపారు. అరెస్టులో భాగంగా ప్రకాశం జిల్లా చెందిన డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కెఎఫ్ బాబు, 8 మంది నిరుద్యోగులను అరెస్టు చేసినటఉల తెలిపారు. ఈ సందర్భగా కెఎఫ్.బాబు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రతిపక్ష నేతగా పాదయాత్రలో ఏటా డిఎస్సి విడుదల చేస్తామని హామీ ఇచ్చి గడిచిన నాలుగు సంవత్సరాల ఏడు నెలలు గడుస్తున్నా ఒక్క డిఎస్సి విడుదల చేయకపోవడం దారుణమన్నారు. డిఎస్సి విడుదల చేయాలని అడిగితే అక్రమంగా నియంతలా, నిరంకుశంగా, కర్కశంగా బట్టలు చించి అరెస్టులు చేసి గుణదల పోలీస్ స్టేషన్ కు తరలించటం దారుణమన్నారు.తక్షణమే రాష్ట్రంలో 25000 పోస్టులతో మెగా డిఎస్సి విడదల చేయాలని డిమాండ్ చేశారు.


డివైఎఫ్ నాయకులను అరెస్టు చేస్తున్న పోలీసులు



కనిగిరిలో నిరసన తెలుపుతున్న నాయకులు

కనిగిరి : డిఎస్సి నోటిఫికేషన్ విడుదల చేయాలని కోరుతూ విజయవాడలో ధర్నా నిర్వహిస్తే డివైఎఫ్ఐ నాయకులను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్లకు తరలించడం దుర్మార్గమని డివైఎఫ్ఐ పట్టణ కార్యదర్శి పి.నరేంద్ర తెలిపారు. డివైఎఫ్ఐ నాయకుల అక్రమ అరెస్టును ఖండిస్తూ బుధవారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుద్యోగుల సమస్యలను పట్టించుకోకుండా ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడం సరికాదన్నారు. డిఎస్సి నోటిఫికేషన్ విడుదల చేయాలని పోరాటం చేస్తే సమస్య పరిష్కరించకపోగా దౌర్జన్యానికి పాల్పడటం తగదన్నారు. అరెస్టులకు భయపడేది లేదన్నారు. నిరుద్యోగులకు న్యాయం జరిగేలా పోరాటం కొనసాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ నాయకులు వలి, శివ, నాయబ్ రసూల్, శ్రీను, నారాయణ, సిఐటియు నాయకులు బషీరా, ప్రసన్న, శాంతి కుమారి తదితరులు పాల్గొన్నారు.


దర్శిలో నిరసన తెలుపుతున్న నాయకులు

దర్శి : డిఎస్సి ప్రకటించాలని నిరసన తెలిపిన నాయకులను అరెస్టు చేయడం అన్యాయమని డివైఎఫ్ఐ నాయకుడు కెవి. పిచ్చయ్య తెలిపారు. నాయకుల అరెస్టును ఖండిస్తూ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లక్షల ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయన్నారు. నిరుద్యోగుల కోసం డివైఎఫ్ఐ నాయకులు చేస్తున్న కార్యక్రమాలను అడ్డుకుని రాష్ట్ర ప్రభుత్వం అరెస్టు చేయడం దుర్మార్గమన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు జెస్సిపాల్, మండల నాయకులు కె.వెంకటరావు, కళ్యాణ్, వెంకి, సురేంద్ర పాల్గొన్నారు.

కుష్టు వ్యాధిపై అవగాహన

ప్రజాశక్తి-శింగరాయకొండ

మండల పరిధిలోని శానంపూడి గ్రామంలో కుష్టు రోగులను గుర్తించేందుకు వైద్యసిబ్బంది ఇంటింటి సర్వే నిర్వహించారు. సర్వేను డిప్యూటీ పారా మెడికల్ అధికారి దామా వెంకటేశ్వర్లు పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శరీరంపై రాగి రంగు మచ్చలు, కను రెప్పలు, కనుబొమ్మల మీద వెంట్రుకలు రాలిపోయినా, చెవులు, తమ్మెల మీద బుడిపెలు తదితర లక్షణాలు ఉంటే వెంటనే వైద్యాధికారులను సంప్రదించాలన్నారు. రాగి రంగు మచ్చలు ఉంటే అశ్రద్ధ చేయరాదని తెలిపారు. వెంటనే వైద్యులను సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఒ సాంబశివరావు, ఆరోగ్య పర్యవేక్షకులు సయ్యద్ మసూద్అలీ, రాజమ్మ, ఎఎన్ఎం నాదేళ్ల సాయిశ్రీ, రవి కుమార్, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

జగన్‌తోనే రాష్ట్రాభివృద్ధి : మంత్రి

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

జగనన్నతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని రాష్ట్ర పురపాలక, పట్టణాభివద్ధి శాఖ మంత్రి ఆదిములపు సురేష్ అన్నారు. యర్రగొండపాలెం బుధవారం ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు. నూతన భవనాలకు శంకుస్థాపన చేశారు. తొలుత యర్రగొండపాలెం పట్టణంలో స్వయం సహాయక సంఘాల పొదుపు మహిళల కోసం నిర్మించిన శ్రీశక్తి భవనాన్ని ప్రారంభించారు. అనంతరం సావిత్రి బాయి పూలే జయంతి సందర్భంగా ఆమె చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పొదుపు సంఘాల గ్రూపు మహిళలకు ఎస్సి,ఎస్టి సబ్ ప్లాన్ ద్వారా మంజూరైన కుట్టు మిషన్లు, ఆటోలు పంపిణీ చేశారు. పట్టణంలో నూతనంగా నిర్మించిన డ్రైనేజీ కాలువలు, సిసి రోడ్లను ప్రారంభించారు. పీడీసీసీ నూతన బ్యాంకు భవనం, మార్కెట్ యార్డ్ ఆవరణలో గోడౌన్‌ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అనంతరం లబ్ధిదారులకు పింఛన్లు పంపినీ చేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి జిల్లా ఉపాధ్యక్షుడు ఒంగోలు మూర్తిరెడ్డి, ఎంపిపి దొంత కిరణ్ గౌడ్, పుల్లలచెరువు ఎంపిపి కందుల వెంకటయ్య, జడ్‌పిటిసి విజయ భాస్కర్, వైస్ ఎంపిపి మందుల అదిశేషు, డిఎల్‌డిఒ సాయికుమార్, ఎంపిడిఒ నాగేశ్వర్‌ప్రసాద్, తహశీల్దారు రవీంద్రారెడ్డి, ఎంఇఒ ఆంజనేయులు, సర్పంచి రామావత్ అరుణబాయి, ఇఒఆర్‌డి ఈదుల రాజశేఖర్ రెడ్డి, వైసిపి మండల కన్వీనర్లు కొప్పర్తి ఓబుల్‌రెడ్డి, బివి.సుబ్బారెడ్డి, సచివాలయ మండల కన్వీనర్ సయ్యద్ జబివుల్లా, నాయకులు నర్రెడ్డి వెంకటరెడ్డి, ఎర్రంరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, రాములు నాయక్ పాల్గొన్నారు.


శంకుస్థాపనలో మంత్రి సురేష్


నివాళుర్పిస్తున్న నాయకులు

విజయతేజ మెడికల్ కాలేజీ అధినేత
గిరినాథ్ కన్నుమూత

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ఏడుగుండ్లపాడు సమీపంలోని విజయతేజ మెడికల్ కాలేజీ అధినేత చింతాడ గిరినాథ్‌శర్మ అనారోగ్యంతో ఓ ప్రవేటు ఆసుపత్రిలో చికిత్సపొందుతూ బుధవారం తెల్లారుజామున మృతి చెందారు.విఐపి రోడ్డులోని ఆయన నివాసం వద్ద గిరినాథ్ శర్మ భౌతికాయానికి విశ్వబ్రాహ్మణసంఘం యువత రాష్ట్ర నాయకులు ఏలూరి కోటేశ్వరరావు,శ్రీశైలం సత్రం ఛైర్మన్ ముత్తుకూరి బాలయ్య, నూతక్కికోటేశ్వరరావు, మాజీ కౌన్సిలర్ పిఎస్.బాబు, విశబ్రాహ్మణ ఉద్యోగులసంఘం అధ్యక్షుడు లక్ష్మయ్య, బీసీ కార్పోరేషన్ మాజీ డైరెక్టర్ కర్రి వేణుమాదవ్, రంగబాబు నివాళులర్పించారు. జిల్లా అధ్యక్షుడు చెన్నుపాటి శ్రీనివాసరావు సంతాపం తెలిపారు. అనంతరం ఆయన కుమారుడు తేజ, సోదరుడుబ్రహ్మానందం అంత్యక్రియలు నిర్వహించారు.

7న పూర్వవిద్యార్థుల సమ్మేళనం

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ఒంగోలు డిఆర్ఆర్ఎం ఉన్నతపాఠశాలలో 1974లో విద్యనభ్యసించిన పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఈనెల 7న నిర్వహిస్తున్నట్లు దండు అంజిరెడ్డి, కారుమూడి ఆంజనేయులు,సిరాజ్ తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి ఉన్నతపాఠశాల ఆవరణలో కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పూర్వ విద్యార్థులు ఈ కార్యక్రమానికి హాజరు కావాలని వారు కోరారు.


సిఎం జగన్‌తో కంది సాయినాథ్

సిఎంను కలిసిన సాయినాథ్

ఒంగోలు బ్యూరో : రవి శంకర్ గ్రూప్స్ అధినేత కంది రవి శంకర్ కుమారుడు సాయినాథ్ సిఎం జగన్‌మోహన్‌రెడ్డిని తాడేపల్లిలోని క్యాంపు ఆఫీస్‌లో బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు

టిడిపిలో చేరిక

సిఎస్ పురంరూరల్ : మండల పరిధిలోని అరివేముల గ్రామానికి పలువురు బుధవారం టిడిపిలో చేరారు. మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి వారికి కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. టిడిపిలో చేరిన వారిలో మేడిపోయిన తిరుపతయ్య యాదవ్, మేడిపోయిన వెలిగొండయ్య యాదవ్, మునగల ఈశ్వర్ రెడ్డి, కత్తులపల్లి వెంకటేశ్వర్లు, వీరం రెడ్డి వెంకటేశ్వర రెడ్డి ఉన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పాల్గొన్నారు.

సాఫ్ట్‌వేర్ ఉద్యోగికి సన్మానం

సిఎస్.పురం : కనిగిరిలోని వైఎస్ఆర్ భవన్‌లో సిఎస్.పురం ఎంపిపి మూడమంచు వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో సాఫ్ట్‌వేర్ ఉద్యోగి యనమల నాగరాజును ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్‌యాదవ్ బుధవారం సన్మానించారు. కార్యక్రమంలో మానవ హక్కుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ షేక్ గౌస్, చెన్నప్పనాయనపల్లి గ్రామ సర్పంచి యనమల పెద్దసుబ్బయ్య, సింగల్ విండో అధ్యక్షుడు పి. సుబ్బరామయ్య పాల్గొన్నారు.



విలేకర్ల సమావేశంలో టిడిపి ఇన్‌ఛార్జి నరేంద్రవర్మ

టిడిపి, జనసేన కలయిక చారిత్రాత్మకం

ప్రజాశక్తి - బాపట్ల రూరల్

టిడిపి, జనసేన కలయిక చారిత్రాత్మకమని, రానున్న ఎన్నికల్లో గెలుపు కోసం సమిష్టిగా పని చేసి విజయం సాధిస్తామని టిడిపి ఇన్చార్జ్ వేగేసన నరేంద్ర వర్మ అన్నారు. స్థానిక జనసేన కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పవన్ కళ్యాణ్, చంద్రబాబు కలయికతో కలిసి పని చేస్తున్నామని అన్నారు. స్థానిక ఏరియా వైద్యశాల, ప్రభుత్వ వైద్య కళాశాల నిర్మాణంపై మాట్లాడారు. జిల్లా కేంద్రంలో పేరుకే వైద్యశాల ఉందని, అక్కడ వైద్యుల కొరత వెంటాడుతుందని అన్నారు. 21మంది వైద్యులు ఉండాల్సిన వైద్యశాల్లో కేవలం 9మంది మాత్రమే విధులు నిర్వహిస్తున్నారని తెలిపారు. డెలివరీ కోసం వచ్చే వారికి ఏదైనా ఇబ్బంది అయితే గుంటూరు వెళ్లాల్సిన దుస్థితి ఏర్పడిందని అన్నారు. డ్యూటీ డాక్టర్ లేరన్నారు. అత్యవసర పరిస్థితుల్లో వైద్యం చేసే నాధుడే కరువయ్యారని ఆరోపించారు. సౌకర్యాలు కల్పించలేని వైసిపి ప్రభుత్వం వైద్యశాలకు వైసిపి రంగులు మంత్రం వేసుకున్నారని అన్నారు. 2021డిసెంబర్లో రూ.500కోట్లతో వైద్య కళాశాల శంకుస్థాపన చేసి 2024లో తరగతులు ప్రారంభిస్తామని చెప్పిన ఎమ్మెల్యే కోనా రఘుపతి ఇప్పుడు ఏమి సమాధానం చెప్తారని ప్రశ్నించారు. నిర్మాణం కుంటినడకగా సాగుతుందని అన్నారు. ఇలాంటి వారికేనా ఓట్లు వేసి గెలిపించామని ప్రజలు చెప్పుకుంటున్నారని ఎద్దేవా చేశారు. ప్రజల సమస్యల పరిష్కారం కోసం పోరాటం చేస్తామన్నారు. భవిష్యత్తు గ్యారెంటీ, బాబు షురిటీ నినాదంతో ప్రతి ఇంటికి వెళ్లి టిడిపి ప్రణాళిక వివరిస్తున్నామని చెప్పారు. కార్యక్రమంలో జనసేన నాయకులు నామన శివన్నారాయణ, కొత్రా మణికంఠ, శ్రీకృష్ణ సాయి పాల్గొన్నారు.



పెన్షన్లు పంపిణీ చేస్తున్న వైసిపి ఇన్‌ఛార్జి అశోక్‌బాబు

నూతన పింఛన్లు పంపిణీ

ప్రజాశక్తి - వేమూరు

వృద్దులు, వితంతువులకు జనవరి నుండి పెంచిన రూ.3వేల పెన్షన్‌ను వైసీపీ ఇన్చార్జ్ వరికూటి అశోక్ బాబు చేతుల మీదగా బుధవారం అందజేశారు. అశోక్ బాబు మాట్లాడుతూ ఎన్నికల ముందు విడతల వారీగా పెన్షన్ రూ.3వేలకు పెంచుతామన్న సిఎం జగన్మోహన్‌రెడ్డి అమలు చేశారని అన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని అన్నారు. పేద ప్రజల అభ్యున్నతి కోసం పాటుపడే జగన్మోహన్‌రెడ్డిని మరోసారి ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ ఎల్లమాటి మోహన్, జడ్పిటిసి గాజుల హేమలత, వైసీపీ కన్వీనర్, మాజీ ఎఎంసి చైర్మన్ మల్లిముంత ఏడుకొండలు, ఎఎంసి చైర్మన్ ఉప్పు శిరీష పాల్గొన్నారు.

సంతమాగులూరు : ప్రజలందరినీ సమానంగా చూస్తానని వైసీపీ ఇన్‌చార్జి పానెం హనిమిరెడ్డి అన్నారు. స్థానిక ఎంపిడిఒ కార్యాలయం ప్రాంగణంలో ప్రభుత్వం పెంచిన రు.3వేల పెన్షన్లను బుధవారం ఆయన పంపిణీ చేశారు. తాను కొత్త అయినప్పటికీ ప్రజలు తనకు బ్రహ్మరథం పడుతున్నారని అన్నారు. రానున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటేసి మంచి మెజార్టీతో గెలిపించి సిఎంకి కానుకగా ఇవ్వాలని కోరారు. నూతనంగా 73మందికి పెన్షన్లు మంజూరైనట్లు తెలిపారు. గతంలో 8581పెన్షన్లు పంపిణీ జరుగుతున్నట్లు తెలిపారు. ప్రజలు పెద్ద ఎత్తున మళ్లీ సిఎంగా వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని గెలిపించుకోటానికి ఇష్టపడుతున్నారని తెలిపారు. కార్యక్రమంలో వైసిపి మండల కన్వీనర్ చింతా రామారావు, ఎఎంసి వైస్ చైర్మన్ విప్పల మునలారెడ్డి, ఒరుగంటి కోటిరెడ్డి, బండి కోటిరెడ్డి, బొల్లినేని రామకృష్ణ, ఎంపీడీఒ ఎన్ శివరామ ప్రసాద్ పాల్గొన్నారు.

చిత్తశుద్ధితో సమ్మెను పరిష్కరించాలి

ప్రజాశక్తి - బాపట్ల

సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలు ప్రభుత్వం చిత్త శుద్ధితో పరిష్కారించాలని యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు నక్క వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. సర్వ శిక్ష అభియాన్ ఉద్యోగులు చేపట్టిన సమ్మె బుధవారం 15వ రోజుకు చేరింది. స్థానిక కలెక్టర్ కార్యాలయం ప్రధాన ద్వారం వద్ద సమగ్ర శిక్ష ఉద్యోగులు చేపట్టిన సమ్మెకు ఆయన సంఘీభావం తెలిపారు. సమగ్ర శిక్ష ఉద్యోగులందరిని రెగ్యులర్ చేయాలని అన్నారు. ఉద్యోగుల న్యాయమైన సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సర్వ శిక్ష ఉద్యోగుల సమ్మెకు పూర్తి సహకారం అందిస్తామన్నారు. సమ్మెకు సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు కె ధనలక్ష్మి మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే మరో దఫా సమగ్ర శిక్ష ఉద్యోగులతో చర్చలు జరపాలని కోరారు. సమగ్ర శిక్షభియాన్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని కోరారు. సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని ఆర్డిఓ జి రవీందర్‌కు అందజేశారు. సిఐటియు జిల్లా



ధర్నాలో యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు నక్క వెంకటేశ్వర్లు

అధ్యక్షులు సిహెచ్ మణిలాల్, ప్రధాన కార్యదర్శి సిహెచ్ మజుందార్, జిల్లా నాయకులు తిరుమలరెడ్డి, యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు జడ వినయ కుమార్, పట్టణ, మండలం, నగరం, అద్దంకి, అమృత లూరు, నిజాంపట్నం, కొల్లూరు, చీరాల, వేటపాలెం, రేపల్లె మండలాల యుటిఎఫ్ బాధ్యులు, కోటేశ్వ రరావు, ఐ శ్రీనివాసరావు, సమగ్ర శిక్ష ఉద్యోగుల సంగం జిల్లా నాయకులు మాణిక్యరావు, జాన్‌వెస్లీ, మోహన్, రమేష్, నాగమణి, సుధా రాణి, జయశ్రీ, రాజేష్, అశోక్, పాల్గొన్నారు.

పెద్దపులివర్రులో ఎన్టీఆర్ విగ్రహావిష్కరణ

ప్రజాశక్తి - భట్టిప్రోలు

మండలంలోని పెద్దపులివర్రు గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఎన్‌టిఆర్ విగ్రహాన్ని టిడిపి నాయకులు బుధవారం ఆవిష్కరించారు. గ్రామంలో ఎన్టీఆర్ విగ్రహావిష్కరణ చేయడం గర్వంగా ఉందని మాజీ మంత్రి నక్కా ఆనందబాబు అన్నారు. తెలుగు జాతి ఆత్మ గౌరవాన్ని ప్రపంచవ్యాప్తంగా వెలుగెత్తి చాటిన మహోన్నతుడు ఎన్టీఆర్ అని కొనియాడారు. పేద, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతే ధ్యేయంగా టిడిపి పనిచేస్తుందని అన్నారు. టిడిపి అధినేత చంద్రబాబు సారథ్యంలో రాష్ట్రంలో మరో మారు టిడిపి అధికారం చేపట్టనుందని ఆశాభావం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో అరాచక పాలన కొనసాగుతుందని అన్నారు. దీనిని వదిలించుకునేందుకు ప్రజలు కంకణం కట్టుకున్నారని అన్నారు. వెల్లటూరులో రెండవ విడత సర్పంచిగా బాధ్యతలు చేపట్టిన బొజ్జ రవి చేత ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. వెల్లటూరు



ఎన్‌టిఆర్ విగ్రహం ఆవిష్కరిస్తున్న నక్క ఆనందబాబు

నుండి పెద్దపల్లి వరకు ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో పర్చూరు ఎమ్మెల్యే ఏలూరు సాంబశివరావు, రేపల్లె ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్, మాజీ ఎమ్మెల్యే ముమ్మనేని వెంకటసుబ్బయ్య, టిడిపి కన్వీనర్ వాకా శేషుబాబు, మోటూరు పుణ్య శ్రీనివాసరావు, నూతక్కి దినకర బాబు, పర్చూరు రమేష్, వేములపల్లి జగన్నాధరావు, తూనుగుంట్ల సాయిబాబా, ఎర్ల జయశీలరావు, రాయన్న ప్రసాదరావు పాల్గొన్నారు.

'సురక్ష'ను సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి - చీరాల

జగనన్న ఆరోగ్య సురక్షను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని డిఎంహెచ్‌ఓ విజయమ్మ అన్నారు. సురక్ష రెండో విడత కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని మరియమ్మ పేట పిహెచ్‌సి వద్ద బుధవారం ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని ఆమె పరిశీలించారు. రోగులను వైద్యులు పరీక్షిస్తున్న తీరును చూశారు. ఆన్లైన్లో రోగి ఆరోగ్య పరమైన విషయాలను నమోదు చేసే విధానాన్ని పరిశీలించి సూచనలు చేశారు. డిఎంహెచ్ఓ డాక్టర్ విజయమ్మ మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని ప్రజలు వినియోగించుకోవాలని కోరారు. ఆరోగ్యశ్రీ నెట్వర్క్ స్పెషాలిటీ డాక్టర్లు వైద్య శిబిరంలో వైద్య సేవలు అందిస్తున్నారని అన్నారు. దీర్ఘకాలిక వ్యాధులతో బాధ పడుతున్న వారికి రెండో విడతలో వైద్యం చేయించుకున్న వారికి నేరుగా మందులు మీ ఇంటి వద్దకే అందిస్తామని తెలిపారు. నెలకు సరిపడా మందులు ప్రతినెలా రోగి



వైద్యశిబిరం పరిశీలిస్తున్న డిఎంఅండ్‌హెచ్ఓ విజయమ్మ

ఇంటి వద్దకు పోస్టు ద్వారా అందిస్తామని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ డిఇ ఏసయ్య, ఆరోగ్యశ్రీ నెట్వర్క్ హాస్పిటల్ శ్రీ కామాక్షి కేర్ హాస్పిటల్ జనరల్ ఫిజీషియన్ డాక్టర్ జి నవీన్ కుమార్, మేనేజింగ్ డైరెక్టర్ తాడివలస దేవరాజు, పిహెచ్‌సి వైద్యులు డాక్టర్ గంజి శిరీష, స్పెషాలిటీ డాక్టర్ చంద్రశేఖర్, శేషు పాల్గొన్నారు.

రేషన్ అక్రమ నిల్వలు స్వాధీనం

ప్రజాశక్తి - కారంచేడు

స్థానిక 14వ వార్డులో ఉన్న మూడో నెంబర్ షాపు వద్ద అక్రమంగా నిలవచేసిన 25క్వింటాళ్ల రేషన్ బియ్యంను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. షాపు నుండి రేషన్ పంపిణీ వాహనానికి ప్రతిరోజు బియ్యం సప్లై చేస్తూ ఉన్నట్లు ఉందని, అయితే వాహనదారుడు లబ్ధిదారులకు ఇవ్వకుండా బియ్యాన్ని అక్రమంగా నిలవజేసినట్లు అధికారులు తెలిపారు. అక్కడ ఉన్న స్టాక్ పాయింట్ను, వాహనదారులను విచారించారు. 25టన్నుల బియ్యం ఉన్నట్లుగా నిర్ధారణ చేసి రేషన్ డీలర్‌పై, వాహనదారునిపై 6ఎ కేసు నమోదు చేసినట్లుగా సివిల్ సప్లై అధికారులు తెలిపారు. అలాగే రేషన్ పంపిణీ



అక్రమంగా నిల్వ ఉంచిన రేషన్ బియ్యం స్వాధీనం

వాహనాన్ని, బియ్యం నిల్వచేసిన ఇంటిని సీజ్ చేసినట్లుగా తెలిపారు. కార్యక్రమంలో సివిల్ సప్లై డిప్యూటీ తాసిల్దారులు ఓంకార్, కిషోర్, అనిత పాల్గొన్నారు.


రహదారి మార్జిన్ పనులు

ప్రజాశక్తి - భట్టిప్రోలు

స్థానిక మార్కెట్ యార్డ్ నుండి పల్లికోన గ్రామం వరకు రేపల్లె వెళ్లే ఆర్ అండ్ బి రహదారి మార్జిన్ దెబ్బతిని రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడటంతో వైసిపి ఇన్చార్జి వరికుటి అశోక్ బాబు చర్యలు చేపట్టారు. 6కిలోమీటర్ల మేర రహదారికి ఇరు వైపులా ఉన్న పెద్ద, పెద్ద గుంటలను జెసిబితో పూడ్చేందుకు తన సొంత ఖర్చుతో బుధవారం పనులను ప్రారంభించారు. ప్రజలు పడుతున్న ఇబ్బందుల దృష్ట్యా ఆయన దృష్టికి తీసుకెళ్లడంతో స్పందించారు. ఆయన రహదారి మరమ్మత్తులు చేసేందుకు చర్యలు తీసుకున్నారు. స్థానిక మార్కెట్ యార్డులో మండల స్థాయి నాయకులతో సమీక్షించారు. ఎక్కడెక్కడ ఏ సమస్యలు ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు. అద్దేపల్లి బాడవ లాలకు వెళ్లే డొంక రోడ్డు పూర్తిగా దెబ్బతిని రాకపోకలకు తీవ్ర ఇబ్బంది పడుతున్నట్లు ఆ ప్రాంత రైతులు ఆయన దృష్టికి తీసుకువచ్చారు. అవకాశం ఉన్నంత వరకు ఉపాధి హామీ నిధులతో పనులు ప్రారంభిద్దామని చెప్పారు. ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి రోడ్డు నిర్మాణానికి చర్యలు తీసుకుంటానని హామీని ఇచ్చారు. మార్కెట్ యార్డ్ నుండి బస్టాండ్ సెంటర్ వరకు నడుచుకుంటూ ప్రజలను పలకరించా. బస్టాండ్ సెంటర్లో బాపట్లలో ధర్నాకు వెళుతున్న అంగనవాడి కార్యకర్తలను పలకరించారు. వారి సమస్యలు పరిష్కారం కావాలని కోరుకుంటున్నానని తెలిపారు. భట్టిప్రోలు కో-ఆపరేటివ్ సొసైటి నివేశన స్థలాలను పరిశీలించారు. స్థలాల్లో ప్రధాన రహదారి ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపట్టాలని లబ్దిదారులు కోరారు. కార్యక్రమంలో వైసిపి మండల కన్వీనర్ మోర్ల శ్రీనివాసరావు, ఎంపీపీ డివి లలితకుమారి, జడ్పిటిసి టి ఉదయ్ భాస్కరి, ఎంపిటిసి కొతరపు పిచ్చేశాస్త్రి, సర్పంచ్ ధారా రవికిరణ్మయి, నాయకులు కుందేటి రమేష్, పడమట శ్రీనివాసరావు, మోర్ల సత్యనారాయణ పాల్గొన్నారు.



పల్లికోన రోడ్డు మరమ్మత్తు పనులు ప్రారంభిస్తున్న అశోక్



పెన్షన్లు పంపిణీ చేస్తున్న కరణం బలరామకృష్ణమూర్తి

పింఛన్ల పంపిణీలో ఆదర్శం

ప్రజాశక్తి - చీరాల

స్థానిక ఎన్ఆర్ అండ్‌పిఎం హైస్కూల్ ఆవరణంలోని ఓఎటిలో బుధవారం జరిగిన వైఎస్సార్ పింఛన్ పంపిణీలో ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణ మూర్తి మాట్లాడారు. కొత్తగా మంజూరైన పెన్షన్లతో కలిపి పట్టణంలో 7455మంది లబ్ధిదారులకు అక్షరాల రు.రెండు కోట్ల ఏడు లక్షలు ప్రతినెల నేరుగా లబ్ధిదారుని చేతికి అందుతుందన్నారు. విశ్వసనీయతకు అర్థం చెబుతూ సీఎం వైఎస్ జగన్ మాట ఇచ్చినట్లే పెన్షన్లను క్రమంగా రూ.3వేల వరకు పెంచారని అన్నారు. ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నారని అన్నారు. ఈసారి కూడా వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సీఎం కావాలని కోరారు. నేడు పెంచిన పెన్షన్లను లబ్దిదారులకు ఎంఎల్‌ఎ చేతుల మీదుగా అందించారు. కార్యక్రమంలో మునిసిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు, వైస్ చైర్మన్లు బొనిగల జై సన్ బాబు, శిఖాకొల్లి రామ సుబ్బులు, వైసిపీ పట్టణ అధ్యక్షులు కొండ్రు బాబ్జీ, రాష్ట్ర మహిళా విభాగ జాయింట్ సెక్రటరీ మల్లెల లలిత రాజశేఖర్, రాష్ట్ర యూత్ సెక్రటరీ యాతం మేరీ బాబు, జిల్లా వాణిజ్య విభాగ అధ్యక్షులు చీమకుర్తి బాలకృష్ణ, జిల్లా ట్రేడ్ యూనియన్ అధ్యక్షుడు సల్లూరి అనిల్, వైస్ ప్రెసిడెంట్ మొగిలి బాబ్జీ, జనరల్ సెక్రెటరీ చిలుకోటి శ్రీనివాసరావు, ట్రెజరర్ మేడూరి శివ పాల్గొన్నారు.

పర్చూరు : మండలంలోని చెరుకూరులో 548మందికి పింఛన్ల పంపిణీ చేసినట్లు పంచాయతీ కార్యదర్శి సత్యనారాయణ తెలిపారు. సర్పంచ్ పేరం సుబ్బారావు చేతుల మీదుగా రూ.16.44లక్షల నగదు పంపిణీ చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో వైస్ ఎంపిపి పాలేరు వీరయ్య, వార్డు సభ్యులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు. కొత్తపాలెం పంచాయతీలో 577మందికి పింఛన్లు పంపిణీ చేసినట్లు సర్పంచ్ పాలపర్తి సంపూర్ణమ్మ తెలిపారు.



బొమ్మలసెంటర్లో సావిత్రీబాయి చిత్రపటానికి నివాళి

సావిత్రీబాయి స్ఫూర్తితో చైతన్యం

ప్రజాశక్తి - పర్చూరు

బడుగు, బలహీన, దళిత, మైనారిటీ వర్గాల అభ్యున్నతే లక్ష్యంగా సావిత్రిబాయి పూలే మహిళా చైతన్యం కోసం కృషి చేశారని బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బాపట్ల రవికుమార్ పేర్కొన్నారు. స్థానిక బొమ్మల సెంటర్లో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు బుధవారం నిర్వహించారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు జువ్వా శివరాం ప్రసాద్, జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనివాసాచారి, జొన్నాదుల వెంకటేశ్వరరావు, ఎన్ఎస్పి రాజు, బంకా మాధవరావు, కారుమంచి రామాంజనేయులు, అంగలకుదురు నటరాజన్, శ్రీనివాసరావు , కాశిం వలి, బత్తుల మాల్యాద్రి, ఖాదర్ భాషా, వీరమల్లు చంద్రమౌళి పాల్గొన్నారు.



సావిత్రీబాయి చిత్రపటానికి హనిమిరెడ్డి ఘన నివాళి

అద్దంకి : స్థానిక మున్సిపల్ కార్యాలయం వద్ద సావిత్రిబాయి పూలే జయంతి వేడుకల్లో ఇన్చార్జి పానెం హనిమిరెడ్డి మాట్లాడుతూ ఆమె సేవలను నేటి తరం ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. సావిత్రీభాయి చిత్రపటానికి నివాళులర్పించారు. రోటరీ క్లబ్ ఆధ్వర్యం లో సావిత్రి బాయి పూలే 193వ జయంతి వేడుకలు స్థానిక రోటరీ కార్యాలయంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో రోటరీ అధ్యక్షులు మలాది శ్రీనివాసరావు, కార్యదర్శి చప్పిడి వీరయ్య, ట్రెజరర్ కొల్లా భువనేశ్వరి, పూర్వ అధ్యక్షులు డాక్టర్ ఉబ్బా దేవపాలన, విద్వాన్ జ్యోతి చంద్రమౌళి, సందిరెడ్డి శ్రీనివాసరావు, షేక్ మొహమ్మద్ రఫీ, అళహరి హరిప్రసాద్ పాల్గొన్నారు.



సావిత్రీబాయి చిత్రపటానికి ఉపాధ్యాయుల నివాళి

మేదరమెట్ల : సావిత్రి సావిత్రిబాయి పూలే స్ఫూర్తితో మహిళలు అక్షరాస్యత పెంచుకోవాలని సిడిపిఓ ఎ కృష్ణకుమారి అన్నారు. సావిత్రి భాయి పూలే 193వ జయంతి సందర్భంగా కోరిసపాడులోని అంబేద్కర్ నగర్ కాలనీ స్కూలు నందు డిబిఆర్సి ఆధ్వర్యంలో నివాళులర్పించారు. ఆడపిల్లలకు, అస్పృశ్యులకు విద్య దూరంగా ఉండే రోజుల్లో చదువులు నేర్పి జీవితాల్లో వెలుగు నింపిన ఆదర్శమూర్తి అని కొనియాడారు. కార్యక్రమంలో హెచ్ఎం ఎన్ సుశీల, కె సుశీల, వై సులోచన, ఐసిడిఎస్ సూపర్వైజర్స్ కె ఇందిరా, ఎ అరుణాదేవి, పద్మజ, రమాదేవి ఇందిరమ్మ పాల్గొన్నారు.



సావిత్రిబాయి చిత్రపటానికి బిసి ఫెడరేషన్ నేతల నివాళి

చీరాల : సావిత్రీభాయి జయంతి సందర్భంగా దండుబాటలోని జాలమ్మగుడి వద్ద ఉన్న ప్రాథమిక పాఠశాల్లో ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. విద్యార్థులకు మిఠాయిలు పంచిపెట్టారు. కార్యక్రమంలో బిసి ఫెడరేషన్ వ్యవస్థాపకులు సిహెచ్ మస్తాన్రావు, యెనుమల యానాదిరావు పాల్గొన్నారు.

వైసీపీకి నష్టమేమీ లేదు

ప్రజాశక్తి - కర్లపాలెం



సమావేశంలో వైసిపి మండల కన్వీనర్ ఏడుకొండలు

జడ్పిటిసి పిట్ల వేణుగోపాల్రెడ్డి టిడిపిలో చేరడం వల్ల వైసిపికి ఎటువంటి నష్టం లేదని వైసిపి మండల కన్వీనర్ ఏడుకొండలు అన్నారు. స్థానిక వైసీపీ కార్యాలయంలో బుధవారం జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడా. 2019లో జడ్పిటిసి, ఎంపీపీ టిడిపిలోకి వెళ్ళడం వల్ల 16వేలపైచిలుకు మెజారిటీతో గెలుపొందామని అన్నారు. ఈసారి దానికి డబల్ మెజార్టీతో గెలుస్తామని అన్నారు. ఆయన పార్టీ మారటం వల్ల అతని ఓటు తప్ప ఏ ఒక్క ఓటు తీసుకెళ్లే దమ్ము లేదని అన్నారు. ఏదో ఆశపడి పార్టీ మారడం తప్ప రేపటి రోజున ఆ పార్టీలో ఉంటాడనే నమ్మకం లేదని అన్నారు. ఇలాంటి వారిని ప్రజలు ఎప్పటికీ నమ్మరని అన్నారు. పార్టీకి ద్రోహం చేసే వ్యక్తులు బయటకు పోయనంత మాత్రాన నష్టం ఏమి జరగదని అన్నారు. జగన్మోహన్రెడ్డిని మరలా సిఎంని చేసుకొని, బాపట్లలో కోన రఘుపతిని భారీ మెజారిటీతో గెలిపించుకుంటామని అన్నారు. కార్యక్రమంలో ఎఎంసి చైర్మన్ సీతారామరెడ్డి, ఉపాధ్యక్షులు పందరబోయిన సుబ్బారావు, సర్పంచులు నక్క లలిత కుమారి, కాగిత కరుణకుమారి, శ్రీనివాసరెడ్డి, నాగాంజనేయులు రెడ్డి, నాని, వెంకటేశ్వర్లు, ఎంపీటీసీలు ఆసిఫ్ ఆలీ, లక్ష్మీ సామ్రాజ్యం, రాతంశెట్టి లక్ష్మణ్, దిండి నాగలక్ష్మి, పులుగు సుబ్బారెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు పరమానంద కుమార్, కార్యవర్గ సభ్యులు నాగేశ్వరరెడ్డి, నాయకులు పేరాల వెంకట సురేష్, తాజ్, వెంకటేశ్వరరెడ్డి, హరిబాబురెడ్డి, షేక్ ఇమ్రాన్, మనోహర్, నాగిరెడ్డి, బెనర్జీ పాల్గొన్నారు.

టిడిపి పథకాలను ప్రజలకు వివరించాలి

ప్రజాశక్తి - అద్దంకి



సమావేశంలో ఎంఎల్ఎ గొట్టిపాటి రవికుమార్

మండలంలోని మణికేశ్వరం ,శింగరకొండపాలెం గ్రామాల నేతలతో ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ విడివిడిగా సమావేశం అయ్యారు. నేతలతో చర్చించారు. అధికార పార్టీ కుట్రలను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు క్షేత్రస్థాయిలో టిడిపి ఓటరు పేజీ నేస్తం పేరుతో 60మంది ఓటర్లకు ఒకరిని సెక్షన్ ఇంచార్జిలుగా 6గురు ప్రతినిత్యం కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ క్రియాశీలకంగా పనిచేసే నాయకులు, కార్యకర్తలను ఎంపిక చేయడం అభినందనీయమని అన్నారు. టిడిపి అధికారంలోకి రాగానే అమ్మకు వందనం, యువగళం, రైతుకు రూ.20వేలు ఆర్థిక సాయం, బీసీలకు రక్షణ చట్టం, దీపం పథకం కింద ఏడాదికి మూడు ఉచిత సిలిండర్లు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, మహాశక్తి కింద 18నుంచి 59ఏళ్ల ప్రతి మహిళకు నెలకు రూ.1500అందజేత అంశాలను ఇంటింటికి తిరుగుతూ ప్రజల్లోకి విస్తృతంగా తీసుకువెళ్లాలని అన్నారు. ఓటర్ జాబితాలపై నిరంతర పర్యవేక్షణ తప్పనిసరని అన్నారు. ప్రతిపక్షంలో రైతేరాజు అని సిఎం అయ్యాక రైతు ఆత్మహత్యల్లో రాష్ట్రాన్ని దేశంలో 2వ స్థానంలో ఉంచాడని అన్నారు. ఎన్నికలకు ముందే టీడీపీ ప్రభుత్వం రైతులకు రుణమాఫీచేసిందని, అన్నదాతా సుఖీ భవ పథకంతో రైతుల్ని ఆదుకున్నప్పటికీ జగన్ చెప్పిన మాయమాటల్నే ప్రజలు నమ్మారని అన్నారు. రైతులకు పెట్టుబడి సాయం రూ.13,500లు ఇస్తానన్న జగన్ రూ.7,500లకే పరిమితంచేశాడని అన్నారు. మేనిఫెస్టో అమలు చేయడం అంటే? ఇదేనాని ప్రశ్నించారు.

చేనేత సమస్యలపై ఐక్య పోరాటం

చేనేత జనసమాఖ్య వ్యవస్థాపక అధ్యక్షులు మాచర్ల మోహనరావు

ప్రజాశక్తి - చీరాల



సమావేశంలో చేనేత జనసమాఖ్య నేత మోహనరావు

రాష్ట్ర వ్యాప్తంగా చేనేతలు ఎదుర్కొన్న సమస్యలపై ఐక్యంగా పోరాడి సాధించుకోవాలని రాష్ట్ర చేనేత జన సమాఖ్య వ్యవస్థాపకులు మాచర్ల మోహనరావు అన్నారు. సమాఖ్య ఆధ్వర్యంలో చేనేత వృత్తి రక్షణ, జీవనోపాధి హక్కు కోసం గోలి సదాశివరావు కళ్యాణ మండపంలో చేనేత సదస్సు నిర్వహించారు. చేనేతలకు ప్రభుత్వం నుండి రావలసిన అన్ని రకాల రాయితీలు సాధించుకోవాలని అన్నారు. సద్దస్సులో 11రకాల చేనేత రిజర్వేషన్ చట్టం కచ్చితంగా అమలు చేయాలని కోరారు. చేనేత ఉత్పత్తులకు ముడి సరుకులైన కాటన్, శిల్క్, జరీ, యారన్లపై 20శాతం సబ్సిడీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. చేనేతలకు నేరుగా లబ్ధి చేకూర్చే త్రిఫ్ట్ కం సేవింగ్స్ పథకంలో 10శాతం కేంద్ర ప్రభుత్వ వాటాగా, 10శాతం రాష్ట్ర ప్రభుత్వ వాటాగా, 10శాతం లబ్ధిదారుల వాటాగా అమలు చేయాలన్నారు. చేనేత వస్త్ర ఉత్పత్తులపై 25శాతం సబ్సిడీ అమలు చేయాలని కోరారు. చేనేత వస్త్ర ఉత్పత్తులు, ముడి సరుకులపై జీఎస్టీ ఎత్తి వేయాలని కోరారు. మార్కెట్ సంక్షోభాన్ని ఎదుర్కొని చేనేత కార్మికులకు రోజువారి పనిని కల్పించడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మూలధనంగా రూ.1000కోట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. చేనేత కార్మికులకు వృత్తి వల్ల వచ్చే వ్యాధులకు వైద్యం చేయించుకునేందుకు అప్పుల ఊబిలో పడకుండా కుటుంబానికి రూ.50వేల ఆరోగ్య భీమా కల్పించాలని కోరారు. మగ్గాల సంఖ్యను బట్టి సహకార సంఘాలకు నాబార్డ్, ఆర్బిఐ నిబంధనల ప్రకారం 4శాతం వడ్డీతో రుణాలు మంజూరు చేయాలని కోరారు. చేనేత కార్మికులందరికీ వృద్ధాప్య పెన్షన్లు అమలు చేయాలని కోరారు. చేనేత ఉపవృత్తుల వారికి కూడా నేతన్న నేస్తం పథకం, ఇతర సంక్షేమ పథకాలు అమలు చేయాలని అన్నారు. చేనేత కుటుంబాలకు నెలకు 150యూనిట్లు ఉచిత విద్యుత్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. చేనేత వృత్తి రక్షణకు గతంలో ఉన్న అన్ని రకాల రాయితీలను పునరుద్దరించాలని కోరారు. ఆప్కో ద్వారా చేనేత ఉత్పత్తులను కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. చట్టసభల్లో చేనేతలకు ప్రాధాన్యతను కల్పించాలని అన్నారు. సదస్సుకు సమాఖ్య అధ్యక్షులు దేవన వీర నాగేశ్వరరావు అధ్యక్షత వహించారు. సదస్సులో ఎంఎల్సి పోతుల సునీత, దేవాంగ కార్పొరేషన్ చైర్మన్ బీరక సురేంద్ర, టిడిపి నాయకులు గొడుగుల గంగరాజు, బిసి కమిషన్ సభ్యులు అవ్వారు ముసలయ్య, మాజీ ఎంపిపి దామర్ల శ్రీకృష్ణ, సజ్జ శ్రీనివాసరావు, వావిలాల దాశరథి, మునగాల వెంకటేశ్వర్లు, దేవన హేమ సుందరరావు, గుంటూరు మల్లికార్జునరావు, గుత్తి సదాశివరావు పాల్గొన్నారు.



దుప్పట్లు పంపిణీ చేస్తున్న సర్పంచి వలేరు రేణుక

దుప్పట్ల పంపిణీ

ప్రజాశక్తి - యద్దనపూడి

మండలంలోని సింగరకొండ వద్ద వృద్ధుల ఆశ్రమంలో వృద్ధులకు సర్పంచ్ వలేరు రేణుక, బాలకోటేశ్వరావు అద్వర్యంలో దుప్పట్లు పంపిణీ చేశారు. టెక్కెం విజయలక్ష్మీ, శ్రీనివాసరావు సహాయంతో పండ్లు, పలహారాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో జ్యోతి, పార్దసారథి, కిరణ్ కుమార్, పోలయ్య, వెంకయ్య పాల్గొన్నారు.



పెన్షన్లు పంపిణీ చేస్తున్న వైసిపి ఇన్చార్జి హనిమిరెడ్డి

ప్రజల ఆదరణ ఉత్సాహాన్నిస్తోంది

ప్రజాశక్తి - అద్దంకి

నియోజకవర్గ ఇన్చార్జిగా బాధ్యతలు చేపట్టినప్పటి నుండి జనం వస్తున్న తీరు చూస్తుంటే ఉత్సాహంగా, ఉత్తేజంగా ఉందని వైసిపి ఇన్చార్జ్ పాణెం అనిమిరెడ్డి అన్నారు. నాలుగు సార్లు గెలిచినా, కొండయినా, అనకొండయినా తగ్గేదే లేదని అననారు. దేనికీ భయపడనని చెప్పారు. అందరి మద్దతుతో అసెంబ్లీలో అడిగెడతానని అన్నారు. స్థానిక మున్సిపల్ కార్యాలయం వద్ద పింఛన్లు పంపిణీ చేశారు. 2024వరకు పరిస్థితి వేరని, రాబోయే ఐదేళ్లలో అద్దంకిలో మార్పు అంటే ఏంటో చూపిస్తామని అన్నారు. పట్టణంలో 4008మందికి రూ.కోటి 21లక్షలు నగదును పెన్షన్ రూపంలో ప్రతి నెల ప్రభుత్వం అందిస్తుందని అన్నారు. సిఎం వైఎస్ జగన్మోహన్రెడ్డి దేశంలో ఎక్కడా లేనివిధంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని అన్నారు. పాలనా సంస్కరణలు దేశానికే ఆదర్శంగా ఉన్నాయని చెప్పారు. వాలంటరీ వ్యవస్థ, సచివాల వ్యవస్థతో ప్రభుత్వ యంత్రాంగాన్ని ప్రజల వద్దకు తెచ్చారని అన్నారు. ఆరోగ్య సురక్ష పథకం ద్వారా గ్రామీణ పేదలకు ఇంటి వద్దకే వైద్యం అందుబాటులోకి వచ్చిందని అన్నారు. వ్యక్తి గతంగా తాను మాటల మనిషిని కానని అన్నారు. చేతల ద్వారానే తనను తాను నిరూపించుకుంటానని అన్నారు. అందుకు మీ అందరి మద్దతు కావాలని కోరారు. తనకు అవకాశం కల్పిస్తే నియోజకవర్గ అభివృద్ధి చేసి చూపిస్తానని అన్నారు. తొలుత సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులు అర్పించారు. సమావేశానికి వైస్ చైర్మన్ పద్మేష్ అధ్యక్షతన వహించారు. కార్యక్రమంలో చైర్ పర్సన్ ఎస్తేరమ్మ, వైస్ చైర్మన్ అనంతలక్ష్మి, కౌన్సిలర్స్ మేడగా రమణమ్మ, విజయలక్ష్మి, సుధీర్, బాలు కోటేశ్వరరావు, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసులు, పూనూరి నరేంద్ర, నాగసూరి శ్రీనివాసరావు, గోపాల్రెడ్డి, కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

మానవత్వం చాటుకున్న హనిమిరెడ్డి

ప్రజాశక్తి - సంతమాగులూరు

వైసిపి ఇన్చార్జి పానెం హనిమిరెడ్డి నూతన పెన్షన్లు పంపిణీకి అద్దంకి వెళ్తుండగా మార్గమధ్యలో సంతమాగులూరు, పుట్టావారిపాలెం గ్రామాల మధ్య గుంటూరు కర్నూలు రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ వారిని పరామర్శించి, వారిని తన సొంత వాహనంలో నరసరావుపేట ప్రభుత్వా సుపత్రికి తరలించారు. గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించారు. ప్రమాదంలో గాయపడిన వారికి వెంటనే స్పందించి సహాయపడిన హనిమిరెడ్డికి పలువురు కృతజ్ఞతలు తెలిపారు.

ముఖ్యమంత్రి నిర్ణయమే శిరోధార్యం

వైసిపి రాష్ట్ర నాయకులు వైవి సుబ్బారెడ్డి వెల్లడి

ప్రజాశక్తి-ఒంగోలు సబర్బన్

వైసిపి అభ్యర్థుల ఎంపిక విషయంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నిర్ణయమే శిరోధార్యమని ఒంగోలు మాజీ ఎంపీ, వైసిపి రాష్ట్ర నాయకులు వైవి సుబ్బారెడ్డి స్పష్టం చేశారు. బుధవారం ఒంగోలు వచ్చిన ఆయన తనను కలిసిన విలేకర్లతో మాట్లాడారు. ఇటీవల ప్రకటించిన వైసిపి అభ్యర్థుల జాబితాలో ఐదుగురి వారసులకు అవకాశం ఇచ్చారని, ఒంగోలు నుంచి మీ వారసుడికి అవకాశం ఇస్తారా..? అని విలేకర్లు అడిగిన ప్రశ్నకు ఆయన సున్నితంగా సమాధానం చెప్పారు. జగన్‌మోహన్‌రెడ్డి ఏది చెబితే అది చేయడానికి తాము సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ఆయన నిర్ణయానికి కట్టుబడి ఉండటం, ఆయనకు అండగా నిలబడటమే తమ కార్యక్రమమని తెలిపారు. కొంతమంది పార్టీని వీడిపోతున్న అంశంపై కూడా ఆయన స్పందించారు. ఎవరు ఎటువైపు వెళ్లినా తమకు ఎలాంటి నష్టం లేదన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేసిన సంక్షేమ పథకాలు, ఆ సంక్షేమ పథకాల ద్వారా లబ్ధిపొందిన కుటుంబాలు జగన్‌కు తోడుగా ఉంటాయని చెప్పారు. కొన్ని చోట్ల బీసీలకు న్యాయం చేయడం కోసం అభ్యర్థులను మార్చాల్సి వచ్చిందని, అలాంటిచోట గతంలో ఉన్న వారికి న్యాయం చేస్తామని చెప్పినా వినకుండా కొంతమంది పార్టీలు మారుతున్నారని, అది వారి వ్యక్తిగత విషయమని చెప్పారు. పార్టీ నుంచి ఎవరినీ వదులుకోవాలనేది తమ ఉద్దేశం కాదన్నారు. చంద్రబాబునాయుడిని నమ్మే పరిస్థితుల్లో ప్రజలు లేరని తెలిపారు. 2014నుంచి 2019వరకు జరిగిన ఆయన పాలనలో ప్రజలకు చెప్పినవి ఏమీ చేయలేదని తెలిపారు. తమ ప్రభుత్వంలో ప్రజలకు ఇచ్చిన హామిలన్నీ నెరవేర్చడం జరిగిందన్నారు. అందుకే తమ పార్టీ రానున్న ఎన్నికల్లో అత్యధిక స్థానాలు గెలుచుకొని మరలా జగన్‌మోహన్‌రెడ్డి సిఎం కావడం ఖాయమని ఉద్ఘాటించారు.

ఓటర్ల నమోదుకు

ఎప్పుడైనా దరఖాస్తు చేసుకోవచ్చు

- 22న ఓటర్ల జాబితా డ్రాఫ్ట్ పబ్లికేషన్ - కలెక్టర్ రంజిత్ బాషా

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

ఓటర్ల జాబితా డ్రాఫ్ట్ పబ్లికేషన్ జనవరి 22వ తేదీన జిల్లాలో ప్రకటిం చడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా తెలియజేశారు. నూతన ఓటర్ల నమోదు కోసం ఎప్పుడైనా దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. బుధవారం స్థానిక కలెక్టరేట్లోని ఆయన ఛాంబర్‌లో రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. జిల్లాలో ఓటర్ల నమోదు, మార్పులు కోసం ఇప్పటివరకు లక్షా 84 వేల 258 దరఖాస్తులు వచ్చాయన్నారు. వాటిని పరిశీలించామని చెప్పారు. ఫాం-6, 7లు, 8లు కలిపి ఇప్పటికి 417 దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. పెండింగ్‌లో ఉన్న అర్జీలను వెంటనే పరిష్కరించడానికి చర్య లు తీసుకుంటామని చెప్పారు. నామినేషన్‌కు 10 రోజుల ముందు వరకు కూడా ఓటర్ల నమోదు ప్రక్రియ ఉంటుందని కలెక్టర్ చెప్పా రు. సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి పి. వెంకటరమణ, బిజెపి ప్రతినిధి కె.వి రామకష్ణ, ఇండియన్ కాంగ్రెస్ ప్రతినిధి డి.రవి, తెలుగు దేశం పార్టీ ప్రతినిధి ఎస్. కె. సంసుద్దీన్, వైఎస్ఆర్‌సిపి ప్రతినిధి ఐ.మాల్యాద్రి, సిపిఎం ప్రతినిధి కోటేశ్వరరావు పాల్గొన్నారు.

అవ్వాతాతలకు అండగా ప్రభుత్వం

కలెక్టర్ రంజిత్‌బాషా

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

నిరుపేద కుటుంబాలు, అవ్వా తాతలకు రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలుస్తోందని జిల్లా కలెక్టర్ పి.రంజిత్‌బాషా తెలిపారు. పెరిగిన వైఎస్ఆర్ పింఛన్ కానుక నగదును లబ్ధిదారులకు పంపిణీ కార్యక్రమాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్.జగన్ మోహన్ రెడ్డి కాకినాడ నుంచి బుధవారం ప్రారంభించగా జిల్లాలోని ప్రజలంతా తిలకించేలా అధికారులు ఏర్పాట్లు చేశారు. వైఎస్ఆర్ పింఛన్ కానుక కింద రూ.2,750 నుంచి రూ.3,000లకు పెరిగిన పింఛన్ నగదు పంపిణీ జిల్లాస్థాయి కార్యక్రమాన్ని బాపట్ల శాసనసభ్యులు కోన రఘుపతి, జిల్లా కలెక్టర్ రంజిత్‌బాషా కలిసి స్థానిక కలెక్టరేట్లో లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం రాష్ట్ర ముఖ్యమంత్రి సందేశాల పత్రికలు, గోడపత్రాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో డిఆర్‌డిఎ పీడీ బి.అర్జున్‌రావు, పీడీగా సిహెచ్ కష్ణ, డిఆర్‌డిఏ అధికారులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.



చెక్కు అందజేస్తున్న కలెక్టర్

'జన్ భాగిదరి'ని జయప్రదం చేయాలి: జేసీ

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహావిష్కరణ ను పురస్కరించుకొని జన్ భాగిదరి కార్యక్రమాలను జిల్లాలో జయప్రదంగా నిర్వహించాలని జిల్లా సంయుక్త కలెక్టర్ చామకూరి శ్రీధర్ తెలిపారు. జన్ భాగిదరి కార్యక్రమాల నిర్వహణ జిల్లా స్థాయి కమిటీ తొలి సమావేశం కలెక్టరేట్లోని జిల్లా సంయుక్త కలెక్టర్ ఛాంబర్లో జరిగింది. విజయవాడలోని స్వరాజ్ మైదాన్‌లో 125 అడుగుల అంబేద్కర్ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాన్ని ఈనెల 19వ తేదీన రాష్ట్ర ప్రభుత్వం ఘనంగా నిర్వహిస్తుందని జిల్లా సంయుక్త కలెక్టర్ చెప్పారు. నాలుగో తేదీ నుంచి 8వ తేదీ వరకు పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థులకు డ్రాయింగ్, డిబేట్, వకత్వ, క్విజ్ పోటీలు నిర్వహించాలన్నారు. ఏడు నుంచి 11వ తేదీ వరకు గ్రామ, వార్డు సచివాలయాల స్థాయిలో అంబేద్కర్ చిత్రపటాలు, విగ్రహాలను ఆవిష్కరించాలన్నారు. 9 నుంచి 18 వ తేదీ వరకు జిల్లా స్థాయిలో ఫోటో ఎగ్జిబిషన్, లఘు చిత్రాలను ప్రదర్శించాలన్నారు. సమావేశంలో జిల్లా అధికారులు పాల్గొన్నారు.

హెచ్‌ఆర్ పాలసీని అమలు చేయాలి

- టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు దామచర్ల - కొనసాగుతున్న సమగ్ర శిక్ష నిరవధిక సమ్మె

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

సమగ్ర శిక్ష ప్రాజెక్ట్‌లో పనిచేస్తున్న ఉద్యోగులకు హెచ్‌ఆర్ పాలసీని అమలు చేయాలని టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు డిమాండ్ చేశారు. సమగ్ర శిక్ష కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగుల ఫెడరేషన్ జెఎసి ఆధ్వర్యంలో ఒంగోలు కలెక్టరేట్ వద్ద జరుగుతున్న నిరవధిక సమ్మెకు ఆయన మద్దతు తెలియజేశారు. ఈ సందర్భంగా దామచర్ల జనార్ధన్‌రావు మాట్లాడుతూ గత 15 రోజులుగా సమగ్ర శిక్ష ఉద్యోగుల ఆవేదనను ప్రభుత్వం పట్టించుకోవ డం దురదష్టకరమన్నారు. రాజశేఖర్ రెడ్డి కొడుకు, సిఎం జగన్ రెడ్డి అందరూ నమ్మి ఓట్లు వేయించినందుకు మిమ్మల్ని నడిరోడ్డుపై నిలబెట్టాడన్నారు సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలను టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు దష్టికి తీసుకువెళ్లి అధికారంలోకి వచ్చిన తర్వా న్యాయం చేస్తామని తెలియజేశారు. సమగ్ర శిక్షలో 26 వేల మంది ఉద్యోగులు ఉన్నారని, టిడిపి మేనిఫెస్టోలో తమను రెగ్యులర్ చేస్తామని హామీ ఇవ్వాలని జెఎసి నాయకులు కోరారు. యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సమగ్ర శిక్ష ఉద్యోగులు భవిష్యత్తులో సమ్మె కొనసాగటానికి ఆర్థిక సహాయ సహకారాలు కూడా అందిస్తామన్నారు. న్యాయమైన డిమాండ్లు పరిష్కారమయ్యేంత వరకు సమ్మెను ఉధృతం చేసి ముందుకెళ్ళాలని సూచించారు. సమగ్ర శిక్ష ఉద్యోగుల నిరవధిక సమ్మెకు సంపూర్ణ మద్దతు తెలియజేశారు. ఉద్యోగులు ఎస్‌పిడి ముట్టడి కార్యక్రమానికి మద్దతు ఉంటుందని తాము పాల్గొంటామన్నారు. సమ్మెకు మద్దతుగా యుటిఎఫ్ లీడర్స్ పాల్గొని ఉద్యోగుల వెన్నంటే ఉండి ముందుకు నడిపిస్తామని, భవిష్యత్తులో న్యాయమైన డిమాండ్లు నెరవేరేంతవరకు మీ వెంట ఉంటామని సంజీవరావు, శ్రీరాములు, బ్రహ్మయ్య, ప్రభాకర్ ,రాజశేఖర్, ఉమామహేశ్వరి, మోజెస్, నాగరాజు, అబ్దుల్ హై, మాల కొండయ్య తెలియజేశారు. ఏఐఎం జనరల్ సెక్రెటరీ చెక్క వెంకటేశ్వర్లు మద్దతు తెలియజేశారు. యునైటెడ్ మెడికల్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు జి నాగేశ్వరరావు మాట్లాడుతూ తెలంగాణలో ఉద్యోగస్తులు ఏవిధంగా అధికార పక్షాన్ని ఓడించారో అందరికి తెలుసని సమగ్ర శిక్ష ఉద్యోగుల ఐక్యతగా ఉండాలని, న్యాయమైన కోరికలు నెరవేరకపోతే ఈ ప్రభుత్వాన్ని అదే గతి పడుతుందన్నారు. మధు వారి టీం తో కలిసి ఆటపాటలతో అలరించారు. యుటిఎఫ్ కొండపి మండల శాఖ రూ.5 వేలు ఆర్థిక సహకారం అందించారు. మద్దిపాడు మండలం చెందిన ఎం కోటేశ్వరరావు రూ.1000లు ఆర్థిక సహాయం అందించారు. సమ్మెలో జెఎసి జిల్లా అధ్యక్షులు ఎం.హరిబాబు, ప్రధాన కార్యదర్శి యు.కళ్యాణి, నాయకులు మధు, నరసింహం, సమగ్ర శిక్ష ఉద్యోగులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న దామచర్ల జనార్ధన్


మాట్లాడుతున్న ట్రాఫిక్ డీఎస్పీ విక్రమ్ శ్రీనివాసరావు

కరాటే శిక్షణా కేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి-ఒంగోలు

హైదరీక్లబ్ లో స్పోర్ట్స్ కరాటే ట్రైనింగ్ సెంటర్‌ను ట్రాఫిక్ డీఎస్పీ విక్రమ్ శ్రీనివాసరావు బుధవారం ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ ఎంతోమంది విద్యార్థులను కరాటే శిక్షణ ద్వారా భావిపౌరులుగా తీర్చిదిద్దుతున్న కరాటే మాస్టర్ నల్లూరి మోహన్‌రావు అభినందనీయుడని కొనియాడారు. శ్రీ ప్రతిభ విద్యాసంస్థల చైర్మన్ నల్లూరి వెంకటేశ్వర్లు, జిల్లా కరాటే అసోసియేషన్ ఉపాధ్యక్షులు మారెళ్ళ సుబ్బారావు పాల్గొన్నారు. ప్రతిరోజు ఉదయం 6.30 నుండి 7 వరకు, సాయం తం 5.30 నుండి 7 వరకు శిక్షణ ఉంటుందని మోహనరావు తెలిపారు.

బాలికల విద్యకు పెద్దపీట: మంత్రి

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

రాష్ట్ర ప్రభుత్వం బాలికల విద్యకు పెద్దపీట వేస్తుందని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ తెలిపారు. యర్రగొండపాలెంలోని కస్తూరి గాంధీ బాలికా విద్యాలయంలో నిర్మించిన ప్రభుత్వ జూనియర్ కళాశాల అదనపు తరగతి గదులను బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి సురేష్ మాట్లాడుతూ పేద విద్యార్థుల ఉన్నత చదువులకు కస్తూరిబా విద్యాలయాలు దేవాలయాలుగా మారాయన్నారు. వాటిని సద్విని యోగం చేసుకోవాలన్నారు. అనంతరం సావిత్రి బాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సావిత్రీబాయి పూలే జీవితం అందరికీ ఆదర్శనీయమని తెలిపారు. మొదటి మహిళా ఉపాధ్యాయురాలిగా ఆమె సేవలు చిరస్మరణీయమన్నారు. కుల వ్యవస్థకు వ్యతిరేకంగా మహిళలు చదువుకోకూడదనే రోజులలోనే మొదటి బాలికా పాఠశాలను తన భర్త జ్యోతిబాపూలేతో కలసి ఏర్పాటు చేసి ఎన్నో కష్టాలు చవిచూసిన మేధావిగా కొనియాడారు. నేటి మహిళా ఉపాధ్యాయులు ఆమె జీవితం ఆదర్శంగా తీసుకుని తమవంతు విద్యా సేవ చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం కస్తూరి ప్రిన్సిపల్ తిరుమలాదేవిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో వైసిపి జిల్లా ఉపాధ్యక్షుడు ఒంగోలు మూర్తిరెడ్డి, ఎంఇఒలు ఆంజనేయులు, మల్లూ నాయక్, ఎంపిపి దొంతా కిరణ్ గౌడ్, జడ్‌పిటిసి విజయభాస్కర్, ఎస్ఎస్ఎ ఇఇ మన్నెయ్య, సర్పంచి రామావత్ అరుణాబాయి, వైసిపి మండల కన్వీనర్ కొప్పర్తి ఓబుల్‌రెడ్డి, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


ప్రిన్సిపాల్‌ను సన్మానిస్తున్న మంత్రి సురేష్

ప్రభుత్వం దిగొచ్చే వరకు పోరాటం

- 'మున్సిపల్' ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉమామహేశ్వరరావు - కొనసాగిన మున్సిపల్ కార్మికుల సమ్మె

ప్రజాశక్తి-ఒంగోలు సబర్బన్

ప్రభుత్వం దిగొచ్చి కార్మికుల డిమాండ్లు నెరవేర్చేవరకు మున్సిపల్ కార్మికుల సమ్మె కొనసాగుతోందని ఎపి మున్సిపల్ వర్కర్స్, ఎంప్లాయిస్ ఫెడరేషన్ (సిఐటియు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ఉమా మహేశ్వరరావు స్పష్టం చేశారు. తమ సమస్యల పరిష్కారం కోసం మున్సిపల్ కార్మికులు చేస్తున్న నిరవధిక సమ్మె బుధవారం తొమ్మిదో రోజుకు చేరుకుంది. మున్సిపల్ కార్మికులు కార్పొరేషన్ కార్యాలయం ఎదుట నిరసన చేపట్టారు. ఉమామహేశ్వరరావు ముఖ్యఅతిథిగా మాట్లాడారు. గత తొమ్మిది రోజుల నుంచి మున్సిపల్ కార్మికులు న్యాయమైన డిమాండ్ల సాధన కోసం పోరుబాట పట్టారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల రెండో తేదీన యూనియన్ నాయకులను చర్చలకు ఆహ్వానించడం జరిగిందన్నారు. చర్చల్లో ప్రధానమైన రెండు డిమాండ్ల విషయంలో మంత్రులు నాన్చుడు దోరణి ప్రదర్శించారని తెలిపారు. ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తామని మంత్రులు చెప్పడం జరిగిందన్నారు. అయితే ఈ మాటలు తమకు నమ్మశక్యంగా లేవని తెలిపారు. అందువల్ల కార్మికులను రెగ్యులర్ చేయడం, సమాన పనికి సమాన వేతనం ఇచ్చేవరకు సమ్మె కొనసాగుతోందని తాము స్పష్టంగా మంత్రులకు చెప్పడం జరిగిందన్నారు. కార్యక్రమానికి సిపిఎం నగర కార్యదర్శి జి రమేష్ మద్దతు తెలిపి మాట్లాడారు. కార్యక్రమంలో సిఐటియు నగర ఉపాధ్యక్షులు తంబి శ్రీనివాసులు, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి కొర్నెపాటి శ్రీనివాసరావు, నగర కార్యదర్శి యు కుమారి, టి విజయమ్మ, కె బాలకృష్ణ, కె.వెంకటేశ్వర్లు, అన్నపూర్ణ, ఆర్ శ్రీనివాసరావు, కె ధనలక్ష్మీ, కె రవికుమార్, కె సాల్మన్ పాల్గొన్నారు.


కార్మికులనుద్దేశించి మాట్లాడుతున్న ఉమామహేశ్వరరావు